తెలంగాణ గురుకుల ప్రవేశాల హాల్‌టికెట్లు విడుదల

-ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలి : ఆర్‌సివో డా.శారద

మొయినాబాద్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త : తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల 2023, 24 వ సంవత్సరాని 6వ తరగతి ప్రవేశాలకు ధరఖాస్తు చేసుకున్న విద్యార్థులు, వారి తల్లి,దండ్రులు వెంటనే హాల్‌టికెట్‌లను ఆన్‌లైన్ ద్వార డౌన్‌లోడ్ చేసుకోవాలని హైద్రాబాద్, రంగారెడ్డి, సమన్వయ అధికారి డా.శారద ఓ ప్రకటనలో తెలిపారు, ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలోని 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు ప్రవేశాలక కోసం దరఖాస్తు చేసుకున్న విద్యార్థిణి, విద్యార్థులు, వెంటనే ఆన్‌లైన్‌లో హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసుకోవాలని తెలిపారు, పరీక్షా తేదికి ఒక్కరోజు ముందు పరీక్షాకేంద్రం యొక్క అడ్రస్‌ను తెలసుకోవాలని సూచించారు, ఆన్‌లైన్ ద్వార హాల్‌టికెట్‌లను టి.జి.టి.డ.బ్లూ, గురుకుల. తెలంగాణ డాట్.ఇన్‌లో లాగిన్‌చేసి డౌన్‌లోడ్ చేసుకోవాలని తెలిపారు, పరీక్షా తేది ఎప్రిల్ 16వ తేదిన ఉదయం 11 గంటల నుండి 1 గంటల వరకు ఉంటుందని అన్నారు, విద్యార్థులకు,వారి తల్లిదండ్రులకు ఏమైనా మిగితా సమాచారం కావాలంటే దెగ్గరలో ఉన్న సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో సందర్శించి వివరాల తెలుసుకోవచ్చని తెలిపారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

సంక్షేమమే ప్రభుత్వం లక్ష్యం

-కెసిఆర్‌ను హ్యాట్రిక్ సిఎంగా చేద్దాం : మంత్రి హరీష్‌రావు

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి హరీష్ రావు

సహావేశానికి హాజరైన ప్రజలు

మర్పల్లి ఏప్రిల్ 13 ప్రభాతవార్త:
తెంలగాణ సాధించుకున్నాక 9 సంవత్సరాలు బిఆర్‌యస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం.అభివృద్ధికి పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతుందని రాష్ట్ర.ఆర్థిక,వైద్య ఆరోగ్య శాఖ మంత్రి టి.హరీష్‌రావు అన్నారు.మర్పల్లి మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన బిఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైనారు.బిఆర్‌యస్ కార్యకర్తలు మంత్రికి ఘనంగా స్వాగతం పలుకుతూ కొత్లాపూర్ నుండి సభా ప్రాంగణం వరకు భారీ బైకు ర్యాలి నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత ప్రభుత్వాలు తెలంగాణా ప్రాంత అభివృద్ధిని గాలికి వదలగా బిఆర్‌యస్ ప్రభుత్వం వచ్చాక ఏ రాష్ట్రంలో లేని విధంగా ఓ వైపు అభివృద్ధి,మరో వైపు సంక్షేమం పథకాలు అమలు చేసిన ఘనత కేవలం కేసిఆర్‌కు దక్కుతుందని అన్నారు.గతంలో కడువెడు నీటి కోసం పడరాని పాట్లు పడేవారని నేడు ప్రతి ఇంటికి నీరు ఇవ్వడం జరుగుతుందని అన్నారు.ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న ప్రతి పక్షపార్టీలు బురుద చల్లుడు కార్యక్రమాలు చేస్తూన్నాయని అన్నారు.బిఆర్‌యప్ ప్రభుత్వం రైతుకు భరోసాను ఇస్తూ రైతు విలువలను పెంచడంతో భూమి ధరలు సైతం పెరిగాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో బస్తా ఎరువు కోసం చెప్పులు లైన్లో పెట్టి నిలిచేవారని అన్నారు.బిఆర్‌యస్ వస్తేనే అన్ని సంక్షేమ పథకాలు దక్కుతాయని ఇతర పార్టీలకు అవకాశమిస్తే కాలిన మోటర్లు,కరెంటు బాధలు తప్పవని అన్నారు.గిరిజనుల సంక్షేమం కోసం 10 శాతం రిజర్వేషన్‌లు అమలు చేపి తాండలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయడంతో గిరిజనుల ఆత్మగౌరవం పెరిగిందని అన్నారు.త్వరలో వికారాబాద్‌కు పాలమూరు సాగునీరు అందిస్తామని అన్నారు.250 కోటలతో వికారాబాద్ మెడికల్‌కాలేజ్ మంజూరి చేయడం జరిగిందనీ దానితో 600 పడకల ఆసుపత్రీ వస్తుందని 150 మంది డాక్టర్లు వైద్య పేవలు అందిస్తారని ఇవి 3 నెలలో పేర్తి అవుతుందని నగరానికి వెళ్ళకుండా వైద్యపేవలు అందుతాయని అన్నారు.తెంగాణాలో 3 ఆయుషు ఆసుపత్రులు మంజూరుకాగా ఒకటి వికారాబాద్‌కు మంజూరి చేయడం జరిగిందనీ ఇందులో 5రకాల వైద్య సేవలు అందుతాయనీ ఆయన తెలిపారు.మందుల నిలువ భవణానికి 4 కొట్లు మంజూరి చేశామని అన్నారు.ఆంధ్ర ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేట్ పరం చేయపోతే అక్కడి అధికార, ప్రతిపక్షపార్టీలు నోరు మూసుకున్నా బిఆర్‌యస్ కల్పించు కోవడంతో కేంద్ర మంత్రి దిగివచ్చి ప్రైవేట్ పరం చేయమని తెలుపడంతో 27 వేల మంది కార్మికులకు సరైన న్యాయం జరిగిందని ఆయన అన్నారు.మర్పల్లి జడ్పీటీసి రొడ్డు మంజూరి చేయమని కోరడంతో రొడ్డు మంజూరికి 10 కోట్ల రూపాయలు మంజూరి ఇస్తామని మంత్రి హామి ఇచ్చారు.వికారాబాద్ ఎమ్మేల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభూత్వం పెట్రోల్,డిజిల్,గ్యాస్ ధరలు పెంచిసామాన్య మానవుని నడ్డి వరుస్తుందని ఆయన అన్నారు. బిఆర్‌యస్ పాలనలో ప్రతి ఇంటికి ఏదో ఒక సంక్షేమ పథకం అందుతుందని సంక్షేమ పథకం అందనీ ఇల్లు లేదని ఆయన అన్నారు.తాండూర్ ఎమ్మేల్యే రోహిత్‌రెడ్డి,వికారాబాద్ జిల్లా ఇన్చార్జి పోచం పల్లి శ్రీనివస్ రెడ్డి ,జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజుగౌడ్‌లు ప్రసంగించారు.కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, నాయబ్‌గౌడ్,రాచన్న,అశోక్,మదుకర్,వైస్‌ఎంపిపి మోహన్‌రెడ్డి, ప్రభాకర్ గుప్తా, శ్రీనివాస్‌గఫార్ గౌస్,మోమిన్‌పెట్, మంట్వారం, మండలాల పలువురు సర్పంచ్‌లు,ఎంటీసిలు నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు. మర్పల్లి మండల కేంద్రం గులాభి మయమైంది.

యాసంగి ధాన్యం కొనుగోలుకు కట్టుదిట్టమైన చర్యలు

-జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ వర్మ

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :
యాసంగి ధాన్యం కొనుగోలుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటూ,రైతులు పంట కోతలు చేసిన వెంటనే కొనుగోలుకు సన్నద్ధం కావాలని జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.యాసంగి ధాన్యం కొనుగోలు అంశంలో తీసుకోవాల్సిన చర్యలపై గురువారం టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు.యాసంగిలో దాదాపు 1.75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని జిల్లాలో 123 ధ్యానం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం సేకరించే విధంగా ప్రణాళిక తయారు చేసుకోవాలని తెలిపారు.జిల్లాలో ఏప్రిల్ మాసంతం వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేయాలని,దీనికి అవసరమైన శిక్షణ కార్యక్రమాలు ,మౌలిక వసతుల కల్పన మూడు రోజులో పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ సూచించారు.యాసంగి సీజన్‌లో ధాన్యం కొనుగోలుకు ప్రతి కొనుగోలు కేంద్రానికి కొత్త ట్యాబ్‌లతో పాటు 40 చొప్పున టార్పలిన్లు,వేయింగ్ మిషన్‌లు,గన్ని బ్యాగులు,మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని,వేయింగ్ మిషన్లు పనిచేస్తున్నాయా లేదా పరిశీలించుకోవాలని లీగర్ మెట్రాలజీ అధికారిని ఆదేశించారు.అదే విధంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి రాజేశ్వర్ ,పౌర సరఫరాల జిల్లా మేనేజర్ విమల,వ్యవసాయ శాఖ అధికారి గోపాల్,డిఆర్‌డిఓ కృష్ణన్,జిల్లా మార్కెటింగ్ అధికారి సారంగపాణి, జిల్లా కోపరేటివ్ ఆఫీసర్ ,జిల్లా లీగల్ మెట్రాలజీ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

హోంగార్డు కుటుంబ సభ్యులకు చెక్కులు అందించిన జిల్లా ఎస్పీ కోటిరెడ్డి

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :
ఇటీవల అనారోగ్య కారణాలతో చనిపోయిన హోం గార్డు అధికారులు గోపాల్,శ్రీనివాస్ చారి,మహిలా హోం గార్డు అధికారిని పెంటమ్మ మరియు రోడ్ యాక్సిడెంట్ నందు చనిపోయిన హోం గార్డు అధికారి రవి కుటుంబ సభ్యులకు జిల్లా ఎస్పీ కోటిరెడ్డి చెక్కులను అందించారు.ఈ సందర్భంగా ఎస్పీ కోటిరెడ్డి మాట్లాడుతూ...హోంగార్డు అధికారుల సేవలు ఎప్పటికి గుర్తుండి పోతాయని హోంగార్డు అధికారులు ప్రశాంతమైన వాతావరణంలో విధులు నిర్వహిస్తూ తమ ఆరోగ్యలను పట్ల ప్రత్యే శ్రద్ధ వహించాలని హోంగార్డు అధికారులకు గాని చనిపోయిన హోంగార్డు అధికారుల కుటుంబ సభ్యులకు ఏమైనా అవసరం ఉన్నట్లు అయితే వెంటనే పోలీస్ అధికారులకు తమకు కాని ఫోన్‌లలో సంప్రదించవచ్చు అని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్‌ఐలు రత్నం,సూరపు నాయుడు,హోంగార్డు అధికారులు,వారి కుటుంబ సభ్యులు,డిపిఓ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరికలు

-ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

బిఆర్‌ఎస్ పార్టీలో చేరికల దృశ్యం

యాచారం, ఏప్రిల్ 13 ప్రభాతవార్త
అభివృద్ధికి ఆకర్షితులై పలు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బిఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి పేరొ్కన్నారు. యాచారం మండల పరిధిలోని మొగుళ్లపంపు గ్రామానికి చెందిన బిజెపి నాయకులు, కార్యకర్తలు పలువురు బిఆర్‌ఎస్ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై గురువారం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి సమక్షంలో బిఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి పార్టీలో చేరిన వారికి గులాబి కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కెసిఆర్ ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బంగారు తెలంగాణలో భాగస్వాములయ్యేందుకు పలు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బిఆర్‌ఎస్‌లో చేరుతున్నారన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి ప్రజలను చైతన్యపరచాలన్నారు. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. చండూరి జయరాజు, నారిమళ్ల వెంకటేష్, చండూరి మహేష్, విష్ణు, సొంటి నరసింహ, సంపత్‌కుమార్, నరేష్, సుమన్, యాదయ్య, రాములు, బుగ్గయ్య, రామరాజు, నవీన్, వరప్రసాద్, జంగయ్యలు పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కర్నాటి రమేష్‌గౌడ్, పాశ్చ బాష, జడ్పీటీసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య, పీఎసీఎస్ చైర్మన్ రాజేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి మల్లేష్, మొండిగౌరెల్లి సర్పంచ్ బండిమీద కృష్ణ, నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఖాజూ మొహమ్మద్, జిల్లా నాయకులు కల్లూరి శివకుమార్, బొల్లంపల్లి వెంకటేష్, మండలి గోపాల్, ప్రధాన కార్యదర్శి పోలే మహేష్, మాజీ సర్పంచ్ మారోజు శ్రీనివాస్‌చారి, ఐవీఎస్‌రెడ్డి, చెవుల శివ, సాయిలు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా మార్చాలి: ఎంపిపి

స్వచ్ఛభారత్ అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి

ఘట్‌కేసర్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:
గ్రామాల్లో సంపూర్ణ పారిశుద్య ం పాటించడం ద్వారా అనారోగ్య సమస్యలను దూరం చేయవచ్చని ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశపుహాలులో గురువారం ఘట్‌కేసర్, కీసర మండలాల సర్పంచులు, కార్యదర్శులు, బిల్‌కలెక్టర్లకు స్వచ్ఛభారత్ గ్రామీణ్ (ఎస్‌బిఎం)పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, ఎంపీఓ నందకిషోర్, డిఆర్‌డిఓ ప్రతినిధులు వారికి పలు అంశాలపై అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ నిషేధం, తడి, పొడి చెత్త, పారిశుద్య నిర్మూలన తదితర విషయాలపై వివరించారు. ప్లాస్టిక్ వినియోగం సక్రమంగా అమలు చేసి చెత్త ద్వారా సేంద్రీయ ఎరువులు తయారు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. గత 4 సంవత్సరాలుగా గ్రామా ల్లో పారిశుద్య పనులు సక్రమంగా నిర్వహించడంలో ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రత్యేక చొరవ చూపారని పేర్కొన్నారు. నిధుల కేటాయింపు లేకపోవడంతో గ్రామా ల్లో అభివృద్ధికి ఆటంకం కల్గుతుందని ఎంపిపి అసంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ గ్రామపంచాయతీలకు నిధులు విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

నేడు నగరంలో అంబేద్కర్ 125అడుగుల నూతన విగ్రహావిష్కరణ

-ఏర్పాట్లు సిద్ధం చేసిన అధికార యంత్రాంగం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 13, ప్రభాతవార్త
భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 125అడుగుల నూతన విగ్రహా ఆవిష్కరణ (ఏప్రిల్-14) నగరంలోని సచివాలయం వద్ద జరిగే వేడుకల్లో ప్రజలను భాగస్వాములను చేయటానికి జిల్లాలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బస్సుల్లో ప్రజలను తరలించటానికి జిల్లా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదేశాల మేరకు మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ సూచనల మేరకు జిల్లా అదనపు కలెక్టర్లు నర్సింహ్మారెడ్డి, అభిషేక్ ఆగస్త్యలు, ఆర్డీఓలు రవి, మల్లయ్యల పర్యవేక్షణలో జిల్లా నుంచి ప్రజలు పాల్గొనటానికి ఏర్పాట్లను సిద్ధం చేసింది. ఏప్రిల్ 14న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని నగరంలోని సచివాలయం వద్ద 125అడుగుల భారీ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగ వైభవోపేతంగ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నందున జిల్లా నుంచి ప్రజలు పాల్గొనటానికి జిల్లా అధికార యంత్రాంగం తగు ఏర్పాట్లు చేసింది.

ఇటుక తయారీకి చెరువు మట్టి

-నిద్రావస్తలో రెవెన్యూ,పోలీస్ శాఖలు -రైతుల పొట్టగొడుతున్న దళారీలు

-ఫిర్యాదు చేసినా పట్టిచుకోవడం లేదన్న గ్రామస్తులు -కాసుల కక్కుర్తితోనే తరలింపని గ్రామస్తుల ఆరోపణ

మాడ్గుల.ఏప్రిల్13,ప్రభాతవార్త :-
పట్టెడు అన్నం పెట్టే రైతన్నలు తన వ్యవసాయ పొలాన్ని సారవంతం చేసుకునేందుకు ప్రభుత్వం మిషన్ కాకతీయ పథకం ద్వారా గ్రామీణ పరిసరలలో ఉన్న చెరువులు,కుంటలల్లో సారవంతమైన మట్టిని ప్రభుత్వం ఉపాధి హామీ కూలీలతో తరలించేందుకు ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది.కానీ గ్రామీణ ప్రాంతంలో పూర్తిగా వ్యవసాయంపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్న రైతులకు చెరువు,కుంటలో ఉన్న సారవంతమైన మట్టిని తరలించేందుకు ట్రాక్టర్లకు డబ్బు లేకపోవడంతో ఇదే అదురుగా భావించిన దళారీలు చెరువు,కుంటలలో ఉన్న మట్టిని పక్కదారి పట్టిస్తున్నారు. లాభాలు ఆశించి ఇటుక తయారీకి తరలిస్తు రెత్తుల పొట్టగొట్టి దళారీలు నామ మాత్రం చార్జీలతో చెరువులో ఉన్న మట్టిని తరలించి లాభాలు పొందుతున్నారు.రైతులకు చెందాల్సిన సారవంతమైన మట్టి దళారిలు తరలిస్తుడంతో ఎవరు అడ్డుకోకపోవడంతో ఎవరికి ఎంత ముట్టిందని గ్రామాలలో గుసగుసలాడుతున్నారు.రైతన్న వ్యవసాయ భూములలోకి తరలించవలసిన సారవంతమైన మట్టిని దళారీలు తరలిస్తుంటే అధికార యంత్రాంగం చోద్యం చేస్తుంది.మండలంలోని పాత బ్రాహ్మణపల్లి చెరువులో గ్రామాని చెందిన కొంతమంది రైతులు తన వ్యవసాయ పొలంలోకి మట్టిని తరలిస్తుంటే అదే అదునుగా భావించిన అధికార పార్టీ నాయకులు సమీపంలో ఉన్న తన ఇటుక తయారికి పెద్ద ఎత్తున మట్టిని తరలిస్తుంటే గ్రామానికి చెందిన పలువురు తహశీల్దార్,పోలీస్‌లకు ఫిర్యాదు చేసిన పట్టించుకొలేదని వారు వాపోతున్నరు.ఈనెల 12న మాడ్గుల రెవిన్యూ, పోలీసులు చెరువులో మట్టి తరలిస్తున్న ప్రాంతం వద్దకు చేరుకుని చూసిచూడనట్లు వెళ్ళిపోయారని గ్రామాస్తుల ఆరోపిస్తున్నారు.అదేవిదంగా మండలంలోని ఇర్విన్ గ్రామాపంచాయితీలోని దిల్‌వార్‌ఖాన్‌పల్లి సమీపంలోని చెరువులోని మట్టిని హైదరాబాద్ సమీపంలోని ఇటుక బట్టీలకు టిప్పర్ల ద్వార తరలిస్తున్నారు.టిప్పర్ల ఓవర్ లోడుతో వెళుతున్నాయని నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండలం అజిలాపురం గ్రామస్తులు టిప్పర్లు రెండు రోజుల పాటు అపితే గ్రామ అభివృద్ధికి 8లక్షలు ఇచ్చి మట్టిని తరలిస్తున్నట్లు సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.టిప్పర్లు అపిన గ్రామానికే లక్షల రూపాయలు ఇస్తే తమ గ్రామనికి ఎంత ఇచ్చారని ఇర్విన్ గ్రామస్తులు గుసగుసలాడుతున్నారు.అదే విధంగా మండలంలోని పలు గ్రామాలలో రైతులకు చెందాల్సిన మట్టిని తరలిస్తుంటే సంబందిత అధికారులు ఎందుకు పట్టిచుకోవడంలేదని ఆయా గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.

బ్రాహ్మణపల్లి చెరువు నుండి తరలిస్తున్న మట్టి

నేటి నుండి చీర్యాల శ్రీ లక్ష్మీనృసింహస్వామి బ్రహ్మోత్సవాలు

ఆలయానికి ముందు కమాన్

ఆలయ గర్భాలయంలో స్వామివారు

కీసర,ప్రభాతవార్తః
నగరానికి అతి చేరువలో చుట్టూ పచ్చని పొలాల మధ్య అందమైన శిల్పకళాకృతులతో భక్తుల కొంగు బంగారంగా విరాజిల్లుతుంది చీర్యాల సంకల్పసిద్ధి శ్రీ లక్ష్మీనృసింహ్మస్వామి ఆలయం.నగరానికి 30 కిలో మీటర్ల దూరంలో ఈ ఆలయం కీసర మండలం చీర్యాల గ్రామంలో ఉంది.2008లో దాతల సహాయంతో స్వామి చెప్పిన చోటే ఆలయ నిర్మాణం చేపట్టారు.ఎడమ తొడ మీద లక్ష్మీ అమ్మవారితో ఉండే స్వామి విగ్రహన్ని ప్రతిష్టించారు.కాశీలో కాలభైరవుని దగ్గర,యాదాద్రిలో నారసింహుని దగ్గర మాదిరిగా ఇక్కడ దర్శనానంతరం తీర్ద ప్రసాదంలు స్వీకరించాక స్వామి చేతిలోని కర్రతో భక్తుల వీపు మీద గట్టడం ఆనవాయితీ ఇలా చేస్తే మేలు జరుగుతుందని భక్తుల నమ్మకం.

ఆలయ నిర్మాణం.. ఓ భగీరథ ప్రయత్నం

ఈ ఆలయ నిర్మాణం ఈ దేవతల ప్రతిష్ట ఇక్కడి పూజావిధానం, భక్తుల సంకల్పములు,అభీష్టములు శ్రీ ప్రగతిని ఫలించడం చూస్తుంటే మానవ మాత్రుడు చేసిన కృషి అనడానికి వీలులేదు.ఇది భగీరథ ప్రయత్నంగా గోచరిస్తుంది.నిష్కలష మానస్కుడు త్యాగధనుడు,నిరంతరం తపోధనుడు,అయిన శ్రీయుత మల్లారపు లక్ష్మీ నారాయణ ఉపాసన తీవ్రతకు,అతని ఆశయము,లక్ష్యము, నిరపేక్షవిగా గ్రహించి,అనుగ్రహించి లక్ష్మీనృసింహుడు తన దివ్య మంగల రూపంతో చీర్యాల యందు భక్తులను అనుగ్రహించడానికి,విష్ణు పంచాయతనం వల్లే తన చుట్టు విష్వక్సేనుడు,అంజనేయుడు, సుబ్రహ్మణ్యేశ్వరుడు అమ్మవార్లతో కొలువు దీరియున్నాడు.భగీరధుడు తీవ్ర తపస్సు చేసి గంగమ్మను దివినుండి భువికి తీసుకువచ్చాడు. మల్లారపు లక్ష్మీనారాయణ యాదఋషివలే తన అంచలంచలమైన భక్తితో తన్నుతాను ఆ లక్ష్మీనరసింహుడికి అర్పించుకుని తన ఉపాసన బలంతో స్వామిని మెప్పించి,దీనజనుల ఉద్ధరణ ఆ స్వామిని చీర్యాలకు రప్పించాడు.ఈ ప్రక్రియలో ఆయన జీవిత విశేషములు ప్రయత్నమే అనిపిస్తుంది.శిలలు వేరు,విగ్రహాలు వేరు,భగవంతుడు వేరు,శిలను శిల్పంగా చెక్కి శిల్పాన్ని మలచి,ఆ విగ్రహానికి యంత్రముల ద్వారా భగవంతున్ని ప్రసన్నుడిగా చేసుకుంటే భగవదంశ ఆ విగ్రహములో ప్రవేశిస్తుంది.భగవంతుడు ప్రత్యక్షమవుతాడు అటువంటి విగ్రహములను ప్రతిష్టించుకున్న దేవాలయంలో భగవంతుడు ఉంటాడు అనడంలో సందేహము లేదు.అటువంటి ఆలయమున్న ప్రదేశము క్షేత్రము.క్షేత్ర దర్శనం వలన కానీ,క్షేత్రములో నిదురించి నగాని,భక్తులకు పాపములు తొలగి,పుణ్య ఫలములు సంప్రాప్తించగలవు.ఇక్కడ అటువంటి అనుభవములు ప్రత్యక్షముగా కన్నులకు కనబడుతున్న దానిని చీర్యాల ఒక క్షేత్రమే కాదు దివ్య క్షేత్రం ఒక సామాన్య గ్రామాన్ని క్షేత్రంగా,దివ్య క్షేత్రముగా మలచిన ఈ ఆధునికి భక్తాగ్రేసరుని పుట్ట పూర్వోత్తములు అధ్యయనం కూడా భగవత్సేవే కథా!

భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లుః

చీర్యాల శ్రీ లక్ష్మీనృసింహ్మస్వామి పంచదశ బ్రహ్మోత్సవాలకు వేలాదిగా తరలివచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేశామని ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ తెలిపారు. ఎండను దృష్టిలో పెట్టుకుని ఆలయం ముందు చలువ పందిళ్లు, మంచినీటి సదుపాయం,ప్రతి రోజు అన్నదానం చేసేందుకు వీలుగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.నగరం నలు మూలల నుండి వచ్చే వారి కోసం ఆర్టీసీ ప్రత్యేక బస్సులు ఆలయం వరకు నడుపనున్నారు.

ఆలయంలో స్వామి వారికి నేటి పూజా కార్యక్రమాలుః

చీర్యాల శ్రీ లక్ష్మీనృసింహ్మస్వామి పంచదశ బ్రహ్మోత్సవాల్లో నేడు ఉదయం 5 గంటలకు స్వామి వారికి ఉత్సవ ప్రారంభస్నపనము, శ్రీ స్వామి వారి గ్రామోత్సవము (ఊరేగింపు) సాయంత్రం 5 గంటలకు ప్రారంభం అవుతుందని ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీ నారాయణ తెలిపారు.

భక్తులకు ఇబ్బందులు కలుగకుండా చలువ పందిళ్లు ఏర్పాటు

మంత్రులకు తప్పని గేటు తిప్పలు..

రైల్వే గేటు పడటంతో నిలిచిన మంత్రుల కాన్వాయ్.

వికారాబాద్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త: రైల్వే నిబంధనల ముందు సామాన్యులైనా.. మంత్రులైనా సమానమే అనే విధంగా సంఘటన చోటు చేసుకుంది. ప్రతినిత్యం వికారాబాద్ ప్రాంత ప్రజలు అనంతగిరి రోడ్డులో ఉన్న రైల్వే గేటు వద్ద రైళ్ల రాకపోకల వల్ల గేటు వేయడంతో నానా ఇబ్బందులు పడుతుంటారు. గురువారం మంత్రులు హరీష్‌రావు, సబితా ఇంద్రారెడ్డి లు సైతం రైల్వే గేటు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని అనంతగిరిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనల కోసం మంత్రులు హరీష్‌రావు, సబితా ఇంద్రారెడ్డి రావడం జరిగింది. దీనిలో భాగంగా అనంతగిరి నుంచి తిరుగు ప్రయాణంగా వికారాబాద్ కోర్టు సమీపంలోని రోడ్డు మార్గంలో బయల్దేరారు. ఇంతలోనే రైల్వే గేటు పడింది. దీంతో మంత్రులు హరీష్‌రావు, సబితా ఇంద్రారెడ్డిలతో పాటు ఎమ్మెల్యేలు డాక్టర్ మెతుకు ఆనంద్, నరేందర్‌రెడ్డి, మహేశ్‌రెడ్డి, కాలె యాదయ్యలు సైతం గేటు ఎత్తే వరకు వేచి ఉన్నారు. ఇది చూసిన పట్టణ ప్రజలు, వాహనదారులు కాస్తా సంతోషం వ్యక్తం చేశారు. రైల్వే గేటు వల్ల పట్టణ ప్రజలు, అటుగా వెళ్ళే వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని, అత్యవసర సమయాల్లో సైతం రైల్వే గేటు పడటం వల్ల పలుమార్లు ప్రాణనష్టం సైతం వాటిల్లిందని, రైల్వే ఓవర్ బ్రిడ్జీ నిర్మించాలని అమాత్యులకు విన్నపాలు చేసిన ఫలితం కనిపించలేదు. గురువారం మంత్రులే స్వయంగా ఈ సంఘటనను చవిచూడటంతో.. ఇప్పటికైన రైల్వే ఓవర్ బ్రిడ్జీ నిర్మాణానికి ఫైళ్లు చకచకా..కదులుతాయని పట్టణ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

'ఆసరా' కోసం డయాలసిస్ రోగుల ఎదురు చూపులు

తాండూరు, ఏప్రిల్ 13, ప్రభాతవార్త: ప్రభత్వం నిరుపేదలను ఆదుకునేందకు ఎన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఆచరణలో మాత్రం పూర్తి స్థాయిలో అమలు కావడం లేదని విమర్శలు వినివిస్తున్నాయి. ప్రభుత్వం అందజేస్తున్న వివిద సంక్షేమ పథకాల కోసం అర్హులైన లబ్దిదారులకు ఎదురుచూపులు తప్పడం లేదు. ప్రభుత్వం వృద్దులకు, వికలాంగులకు, వితంతువులకు ఆసరా ఫించన్ అందిస్తున్న విషయం తెలిసిందే. అయితే, ఇటీవల ప్రభుత్వం డయాలసిస్ రోగులకు ఆసరా అందిస్త

బీమా పథకాలను డ్రైవర్లు సద్వినియోగం చేసుకోవాలి

డ్రైవర్లకు భీమా పాలసీని అందజేస్తున్న సౌత్ ఇండియా బ్యాంక్ మేనేజర్ ఉమాకాంత్

మేడ్చల్, ఏప్రిల్ 13. ప్రభాతవార్త ః
ప్రజా సేవలో ఉండే డ్రైవర్లకు ప్రభుత్వం అందిస్తున్న డ్రైవర్ భీమా పథకాలను సద్వినియోగం చేసుకుని లబ్ధి పొందాలని ఆలీండియా బంజారా సేవా సంఘం జాతీయ కోశాధికారి వెంకన్న అన్నారు. కంటి వెలుగు పథకంలో పని చేస్తున్న డ్రైవర్లకు ప్రధానమంత్రి జీవన జ్యోతి భీమా సురక్ష కవచ్ భీమాలను సౌత్ ఇండియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో 81 మంది డ్రైవర్లకు పాలసీలను బ్యాంక్ మేనేజర్ ఉమాకాంత్ నాయుడు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ప్రజా సేవలో రోడ్ల మీద తిరిగే పేద డ్రైవర్లకు భీమా చేయించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ప్రభుత్వం ప్రవేశ పెట్టిన భీమా పథకాలను అందరికి తెలియజేయాలని ఆయన కోరాడు. ఈ సందర్భంగా టీఎన్ జీవో రాష్ట్ర అధ్యక్షుడు ఈశ్వర్ మాట్లాడుతూ 81 మంది డ్రైవర్లకు వెంకన్న చొరువ తీసుకుని భీమా పాలసీని అందేలా చూడటం శోచనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ మణికంత, డ్రైవర్లు బాలు నాయక్, వినయ్, వేణు, నర్సింహ, అరుణ్, పరుషరాం, శివ పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి : జడ్పిటిసి

మేడ్చల్, ఏప్రిల్ 13. ప్రభాతవార్త ః కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్ జడ్పిటిసి శైలజ విజయనందరెడ్డి అన్నారు. మేడ్చల్ మండలంలోని సైదోనిగడ్డ తండాలో గురువారం కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ సుతాజ కిషన్‌తో కలిసి జడ్పిటిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు అందత్వ సమస్యలు లేకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నదని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విదంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఏక కాలంలో కంటి సమస్యల కోసం పరీక్షలు నిర్వహించే ఈ కార్యక్రమాన్ని చేపట్టడం కేవలం సీఎం కేసీఆర్‌కే సాధ్యపడిందని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా కంటి పరీక్షలు నిర్వహించి, మందులు అందజేయడంతో పాటు కంటి అద్దాలు అందజేసి, ఆపరేషన్‌లు కూడ చేయిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయనందరెడ్డి, ఉప సర్పంచ్ లక్ష్మణ్, వార్డు సభ్యుడు రవీందర్, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని సందర్శించిన ఎస్ఎస్‌జీ పాఠశాల విద్యార్థులు

మేడ్చల్, ఏప్రిల్ 13. ప్రభాతవార్త ః విజ్ఞాన సదస్సులో భాగంగా మేడ్చల్‌లోని ఎస్ఎస్‌జీ పాఠశాల ప్రీ ప్రైమరీ విద్యార్థులు జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రాధాకృష్ణ విద్యార్థులకు వివిద రంగాల్లోని మేధావులు, ఉన్నత వ్యక్తుల జీవిత చరిత్రల పుస్తకాల గురించి వారిని వివరించారు. అదే విదంగా పుస్తకాల పఠనంతో మేదస్సు పెరుగతుందని, సెల్ ఫోన్‌లను చూడకుండా పుస్తకాలను చదువే అలవాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు,గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వీవీలకు జేసీఎస్ఎస్ సభ్యులు వేతనాలు అందజేత

విద్యావాలీంటర్లకు వేతనాలు అందజేస్తున్న జేసీఎస్ఎస్ సభ్యులు

ఘట్‌కేసర్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఇద్దరు విద్యావాలీంటర్లకు జేసీఎస్ఎస్ సభ్యులు వేతనాలు అందజేశారు. పాఠశాలలో 6, 7, 8 తరగతులకు హిందీ, తెలుగు టీచర్ల కొరత ఉండటంతో ప్రధానోపాధ్యాయురాలు అనిత ఇద్దరు విద్యావాలీంటర్లను నియమించుకొని విద్యార్థినులకు విద్యాభోధన చేస్తున్నారు. వీవీలకు ప్రతినెలా వేతనాలు అందించాలని ఆమె మాజీ సర్పంచ్-జనచైతన్య సేవాసమితి వ్యవస్థాపకులు అబ్బసాని యాదగిరియాదవ్‌ను కోరగా ఆయన సానుకూలంగా స్పందించి జేసీఎస్ఎస్ సభ్యుల ద్వారా వీవీలు జూవేదభేగం, సౌందర్యజ్యోతిలకు వేతనాలు అందిస్తున్నారు. ఈమేరకు గురువారం ఒక్కొ వీవీకి రూ.7 వేల చొప్పున ఇద్దరు వీవీలకు ఫిబ్రవరి నెలకు సంబంధించిన రూ.14 వేయిలను 17వ వార్డు కౌన్సిలర్ బేతాల నర్సింగ్‌రావు, జేసీఎస్ఎస్ సభ్యుడు లంబ ఆనంద్‌లు వేతనాలను అందజేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయురాలు ఉమ, జేసీఎస్ఎస్ ప్రధానకార్యదర్శి సార శ్రీనివాస్‌గౌడ్, టీచర్లు పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరాన్ని వినియోగించుకోవాలి: సర్పంచ్

కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ డేరంగుల రాజన్న

యాచారం, ఏప్రిల్ 13 ప్రభాతవార్త
మండలంలోని నల్లవెల్లి గ్రామంలో గురువారం కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ డేరంగుల రాజన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 18 సంవత్సరాలు నిండిన వారంతా కంటి సమస్యలు ఉంటే శిబిరానికి వచ్చి పరీక్షలు చేయించుకోవాలన్నారు. గ్రామంలో వారం రోజుల పాటు శిబిరం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వినోద్, వార్డు సభ్యులు లక్ష్మి, యాదయ్య, ఇబ్రహీం, సంగీత, గ్రామ కార్యదర్శి రామకృష్ణారెడ్డి, ఎఎన్ఎం సుగుణ, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ ఆయాలు, విబికెలు పాల్గొన్నారు.

దశలవారీగా గ్రామాబివృద్ధికి కృషి

యాలాల ఏప్రిల్ 13,ప్రభాతవార్త : యాలాల గ్రామాన్ని దశలవారిగా అభివృద్ధి చేసి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు యాలాల మండల కేంద్రంగ్రామ సర్పంచు సిద్రాల సులోచనాశ్రీనివాస్ పేర్కొన్నారు.గురువారం యాలాల గ్రామ పంచాయతీ పరిధిలోని 1వ వార్డు మైనార్టీ కాలనీలో గ్రామ పంచాయతీనిధులతో సిమెంటు రోడ్డు నిర్మాణ పనులను సర్పంచు ప్రారంభించారు.ఈ సందర్భంగ ఆమె మాట్లాడుతూ గ్రామంలో కనీస మౌళిక సదుపాయాల కల్పనకు తనవంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అంజయ్యగౌడు, ఉప సర్పంచు గొల్ల శ్రీనివాస్,వార్డు సభ్యులు బసప్ప,మొలానా బీ,నాయకులు పాండుగౌడు,చాకలి బాల్‌రాజ్,గంతల్ అహ్మద్, భాస్కరాచారీ,విజయ్,మౌలానా తదితరులు పాల్గొన్నారు.

యాలాల మైనార్టీ వార్డులో సిసి రోడ్డు పనులు ప్రారంభిస్తున్న సర్పంచు

అభివృద్ధి ఏందో చేసి చూపించా : ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి

పెద్దేముల్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:
నలభై ఎండ్లలో కాని అభివృద్ధి నాలుగేండ్లలో చేసి చూపించానని, అభివృద్ధిలో తాండూరు ప్రాంతాన్ని అగ్రగామిగా నిలుపుతామని ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి అన్నారు. పల్లెపల్లెకు పైలెట్‌లో భాగంగా మండలంలోని గిర్మాపూర్, ఉషానాయక్ తాండా, జైరాంతాండా, ఒంటిమామిడితాండా, ధారునివాగుతాండా, గొట్లపల్లి, హన్మాపూర్, ఇందూరు. ఆత్కూర్, ఎర్రగడ్డతాండా, సిద్దన్నమడుగుతాండా, తట్టెపల్లి గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్‌వన్ స్థానంలో ఉందని గుర్తుచేశారు. సంక్షేమం, అభివృద్ధి బిఆర్ఎస్‌తోనే సాధ్యమని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో యంపిటీసీల ఫోరం రాష్ట్ర ఉపాధ్యాక్షులు వెంకటేష్‌చారీ, మండల బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షుడు కోహీర్ శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు కుర్వ పద్మమ్మ, సుమలత, ఎస్.పద్మ మొగులప్ప, యంపీటీసీలు ప్రవీన్‌పటేల్, లొంకనీలు, నాయకులు రుక్మాపూర్ రమేష్, గొట్టపల్లి శేఖర్, హన్మాపూర్ వెంకట్, రాంరెడ్డి, మల్లప్పస్వామి, మహిపాల్‌రెడ్డి, మాజీ వైస్ యంపిపి లక్ష్మన్, మాజీ సర్పంచ్‌లు ఇందూరు మొగులప్ప, లొంక నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

గొట్లపల్లిలో అభివృద్ధి పనులను శంఖుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

తట్టెపల్లిని మండల కేంద్రంగా సాధించేవరకు అలుపెరుగని పోరాటం చేస్తాం -మండల సాధన సమితి ఉపాధ్యక్షులు గోపాల్

పెద్దేముల్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త: తట్టెపల్లిని మండల కేంద్రంగా సాధించేవరకు అలుపెరుగని పోరాటం చేస్తామని మండల సాధన సమితి ఉపాధ్యాక్షులు కొండాపూర్ గోపాల్ అన్నారు. పెద్దేముల్ మండలం తట్టెపల్లి చౌరాస్తాలో చేపట్టిన రిలే నిరహారదీక్ష గురువారంతో 7వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మండల సాధన సమితి ఉపాధ్యాక్షులు గోపాల్, కార్యదర్శి శంకర్, మాజీ డైరెక్టర్ ప్రభుకుమార్ మాట్లాడుతూ మండల ఏర్పాటు కోసం 11 గ్రామపంచాయతీలు తీర్మానం చేసిన తట్టెపల్లిని మండల కేంద్రంగా ఎందుకు ప్రకటించడంలేదని ప్రశ్నించారు.అన్ని అర్హతలున్న తట్టెపల్లిని మండల కేంద్రంగా చేయవలసిన అవసరం ఎంతైన ఉందని అన్నారు. తట్టెపల్లిని ఎమ్మెల్యే మండల కేంద్రంగా చేస్తే తామంత ఆయన వెన్నంటే ఉంటామని హామి ఇచ్చారు. పార్టీలకతీతంగా తాము పోరాటం చేస్తున్నామని తట్టెపల్లిని మండల కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కిష్టప్ప, మాజీ యంపిటిసి గేమ్యానాయక్, రాంచెంద్రి, రామప్ప, బక్కన్న, పండరి, సత్తార్, జైరాం, విజయ్,రవి, వెంకటేశం, సంగప్ప, ఏసప్ప,దేవన్న తదితరులు పాల్గొన్నారు. తట్టెపల్లి మండల ఏర్పాటు కోసం సలీం పాడిన పాట అందరిలో కొత్త ఉత్సాహాన్ని నింపింది.

సామాజిక వ్యవస్థల సామర్థ్యాలపై సదస్సు

ఘట్‌కేసర్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:
ప్రజలు, విద్యావంతులు సామాజిక వ్యవస్థల పరిజ్ఞానాన్ని ఏకకాలంలో చేయాల్సిన వ్యవహారాలను నిరంతరం కొనసాగించాలని ఐఐఎం ప్రొఫెసర్ రవిచంద్రన్ అన్నారు. ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడలోని నల్ల నర్సింహ్మారెడ్డి సమీకృత కళాశాలలో గురువారం ఐఐఐసీ-ఐఐసీల సౌజన్యంతో మేనేజింగ్ సోషల్ ఆర్గనైజేషన్ కార్యక్రమం జరిగింది. ఈకార్య క్రమానికి ముఖ్యఅతిధిగా ఇండోర్ ఐఐఎం రిటైర్డ్ డైరక్టర్-అహ్మదాబాద్ ఇండి యన్ ఇన్సిస్ట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ప్రొఫెసర్ ఎన్.రవిచంద్రన్ విచ్చేసి ప్రసంగిం చారు. ఈసందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం పుస్తకాన్ని ఆవిష్కరించి టీటీడీ సం స్థపై సూక్ష్మ పద్ధతిలో వివరించారు. సామాజిక వ్యవస్థల పరిజ్ఞానాన్ని ఏకకాలంలో అవిచ్ఛిన్నంగా కొనసాగించడానికి పనిచేస్తున్న అంశంపై ఆయన విపులంగా తెలియ జేశారు. ఈసందర్భంగా రవిచంద్రన్‌ను కళాశాల డైరక్టర్ డాక్టర్ సీవీ క్రిష్ణారెడ్డి శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో ఐఐసీ కన్వీనర్ డాక్టర్ జె.జనార్దనరాజు, కోకన్వీనర్ డాక్టర్ కృష్ణమోహన్ చిన్నాల, డాక్టర్ రవీంద్రరెడ్డి, వివిధ విభాగాల అధిపతులు, అధ్యా పకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అంబేద్కర్ జయంతికి ఏర్పాట్లు పూర్తి

ఘట్‌కేసర్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త: ఘట్‌కేసర్‌లో శుక్రవారం భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మేకల దాసు, ప్రధానకార్యదర్శి ఇరిటం శ్రీనివాస్‌లు తెలిపారు. ఘట్‌కేసర్ పట్టణంలోని చౌరస్తాలో అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా విగ్రహానికి రంగులు వేసి ఆవరణను పూలతో అలంకరించామని ప్రజాప్రతినిధులు, నాయకులు, వివిధ సంఘాల సభ్యులు పాల్గొని అంబేద్కర్‌కు నివాళులు అర్పించాలని వారు కోరారు. ఈసందర్భంగా వాసవీటవర్స్ ఆవరణలో సమావేశం ఏర్పాటు చేస్తున్నామని అంబేద్కర్‌పై ప్రజాప్రతినిధులు, నాయకులు మాట్లాడాలని ఆయన ఆశయాల సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాల్సిన అవసరముందన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఉంటుందని అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై అంబేద్కర్ జయంతిని విజయవంతం చేయాలని వారు కోరారు.

మిషన్ వాత్సల్య పథకంపై నిర్లక్ష్యం

ఘట్‌కేసర్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:
కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న మిషన్ వాత్సల్య పథకంపై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని ఎంపిపి వై.సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండల పరిషత్ కార్యాలయంలోని తన చాంబర్‌లో గురువారం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మిషన్ వాత్సల్య పథకానికి సంబంధించి ధరఖాస్తు చేసుకోవడానికి ఈనెల 15వ తేదీ వరకు అవకాశం ఉందని తెలిపారు. తల్లిదం డ్రులు కోల్పోయిన పిల్లలకు, వెనుకబడిన వర్గాలకు, ఆర్థిక ఇబ్బందులు ఉన్న వారి కోసం కేంద్రం ఈపథకాన్ని అమలు చేస్తుందని చెప్పారు. ఈపథకంపై అధికారులు ఏలాంటి సమాచారం ఇవ్వకపోవడంతో ప్రజాప్రతినిధులు, ప్రజలకు తెలియజేయలేకపోయారని రెండు రోజుల్లో సంబంధిత పత్రాలు ఎలా సమర్పించి ధరఖాస్తు చేసుకుంటారని ఆయన ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలపై అధికారులు నిర్లక్ష్యధోరణితో వ్యవహరిస్తున్నారని, ఆయుష్మాన్ భారత్ పథకాన్ని 28 రాష్ట్రాల్లో అమలు చేస్తుండగా తెలంగాణాలో ప్రజలకు చేరకుండా అడ్డుపడుతున్నారని పేదప్రజల కోసం కేంద్రం లక్షల రుపాయల విలువైన చికిత్స ఉచితంగా అందిస్తుండగా రాష్ట్ర సర్కార్ అలసత్వం ప్రదర్శిస్తూ అధికారులకు సరైన భాద్యతలు నిర్వహించకుండా చేయడం సమంజసంగా లేదన్నారు. మండల స్థాయి అధికారులు కేంద్ర ప్రభుత్వ పథకాలపై నిర్లక్ష్యం చేయకుండా ప్రజలకు తెలియజేస్తే వినియోగించుకుంటారని ఎంపిపి పేర్కొన్నారు.

గానుగుమర్ల తండా సర్పంచ్ భర్త బిఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిటిసి లచ్చిరాంనాయక్

కడ్తాలన, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :
మండల పరిధిలోని గానుగుమర్ల తండాలో నిన్న జరిగిన ఘటనపై పత్రిక విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి 12 సంవత్సరాల మైనర్ బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన ఘటనపై బిఆర్ఎస్ పార్టీ పూర్తి బాధ్యత వహిస్తూ సర్పంచ్ భర్త మోత్యానాయక్‌ను బిఆర్ఎస్ పార్టీ కడ్తాల్ మండల అధ్యక్షులు కంబాల పరమేష్ బిఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేశారు. కార్యక్రమంలో కర్కల్ పహాడ్ ఎంపిటిసి లచ్చిరాంనాయక్, రైతు సమన్వయ సమితి కో ఆర్డినేటర్ జోగు వీరయ్య, వార్డు సభ్యులు మహేష్, అంజి నాయక్, రామకృష్ణ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

టీబీ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్‌లు పంపిణీ

టి.బి. పెషంట్లకు న్యూట్రిషన్ కిట్‌లను అందజేస్తున్న దాత.

షాద్‌నగర్, ఏప్రిల్ 13, (ప్రభాతవార్త) : షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం షాద్‌నగర్ పట్టణానికి చెందిన రిటైర్డ్ ఫిజియోథెరపిస్ట్ ప్రేమ్‌రాజ్ కుమార్తె నిహారిక ముగ్గురు టీబీ వ్యాధిగ్రస్థులకు సహృదయంతో న్యూట్రిషన్ కిట్లు అందజేశారు. ఉన్నత వైద్యాధికారుల ఆదేశానుసారం ఈ కిట్లు పంపిణీ చేశామని, 6 నెలల పాటు టి.బి. రోగులకు మూడు కిలోల బియ్య, ఒక కిలో కందిపప్పు, ఒక కిలో గోధుమపిండి, ఒక్క లీటర్ మంచినూనె, 30 గుడ్లు, బెల్లంపట్టిలు ఇవ్వడం జరుగుతుందని ఆమె వివరించారు. తనవంతు సహాయంగా ముగ్గురికి అందిస్తున్నానని, ఇంకా చాలా మంది టి.బి. పెషంట్లు ఉన్నారని వారికి కూడా సాధ్యమైంతన వరకు సహాయం చేయడానికి దాతలు ముందుకు రావాలని ఈ సందర్భంగా ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఝాన్సీ, హెల్త్ ఎడ్యూకేటర్ జి.శ్రీనివాసులు, శివరాజ్, టి.బి. ల్యాబ్ సూపర్‌వైజర్ షఫీ, టీబీ ఫార్మసీ హెల్త్ సూపర్‌వైజర్ రవి, టి.బి. ల్యాబ్ టెక్నీషియన్ సలాం ఖాన్, ఆశా తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు నీటిశుద్ధి పరికరం అందజేత

బషీరాబాద్,ఏప్రిల్ 13ప్రభాతవార్త
మండల పరిధిలోని నావల్గా గ్రామానికి చెందిన మాధవి గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాలకు ఆర్ఓ వాటర్ ప్యూరీఫైర్‌ను అందజేశారు. గురువారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తన భర్త నవల్గా దివంగత సర్పంచ్ డి.నర్సిములు జ్ఞాపకార్థం పాఠశాలకు ఆర్ఓ ప్యూరీఫైర్ వాటర్ పరికరాన్ని అందజేశారు.ఈ సందర్భంగా అమె మాట్లాడుతు తన భర్త దివంగత సర్పంచ్ నర్సిములు రెండవ వర్ధంతి సందర్భంగా ఆయన ఆశయ సాధన కోసం ప్రతి సంవత్సరం పేద విద్యార్థుల కోసం నిర్మాణాత్మకమైన వాటిని ఆయన జ్ఞాపకార్థంగా అందించనున్నట్లు తెలిపారు .అంతేగాక పాఠశాలలో సమయానికి విద్యాబోధన జరిగేలా ప్లాన్ ప్రకారం నడుచుకునటకై ఎలక్ట్రికల్ కాలింగ్ బెల్‌ను విరాళంగా అందించారు. కార్యక్రమంలో మాధవి కుమార్తెలు చందన,భార్గవి,సభ్యక్షులు పటేల్ మహేష్‌కుమార్,పాఠశాల హెచ్ఎం విజయ్‌కుమార్,ఎస్ఎంసీ చెర్మేన్‌లు, గ్రామసర్పంచ్ లాలప్ప,ఉపసర్పంచ్ సిద్దయ్య,ఎంఈఓ సుధాకర్‌రెడ్డి, గ్రామస్దులు నర్సింహారెడ్డి, నర్సిములుగౌడ్ ,అంజిలయ్య, శ్రీధర్, అనంద్, వెంకటప్ప,వార్డు సభ్యులు,పాఠశాల సిబ్బంది సంతోష్‌కుమార్, నర్సిములు,రవికుమార్,నాగరాజు,పవిత్ర,ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు పథకంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

-ఇబ్రహింపల్లి సర్పంచ్ ఎన్ను మంజూల జంగారెడ్డి

ఇబ్రహింపల్లిలో కంటి వెలుగును ప్రారంభించిన సర్పంచ్ ఎన్ను మంజూల జంగారెడ్డి

చేవెళ్ల, ఏప్రిల్ 13, ప్రభాతవార్త
కంటి వెలుగు పథకం పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఇబ్రహింపల్లి సర్పంచ్ ఎన్ను మంజూల జంగారెడ్డి సూచించారు. గురువారం చేవెళ్ల మండలం ఇబ్రహింపల్లి గ్రామ పంచాయతీ కార్యాల యంలో కంటి వెలుగు పథకంను ప్రారంబీంచారు.ఈ సందర్భంగా ఇబ్ర హింపల్లి సర్పంచ్ ఎన్ను మంజూల జంగారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఇక్కరు కంటి వెలుగులో ఉచితంగా చికిత్సలు చేసుకోవాన్నారు. ఉచితం గా పెదలకు కంటి పరిక్షలను చేసి కంటి అద్దాలను అందజేస్తుందన్నా రు.గ్రామంలోని ప్రతి ఒక్కరు కూడా కంటి పరీక్షలను చేసుకోవాలన్నారు. పరీక్షలు చేసిన తవారుత అవసరమైతే కంటి అద్దాలు, మందులను ప్రభుత్వం అందజేస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజల ఇంటికి వచ్చి పరీక్షలు చేయడం అదృష్టంగా బావించాలన్నారు.కంటి వెలుగును సద్వినియోగం చేసుకుని లబ్దిపోందాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎన్ను జంగారెడ్డి, ఉప సర్పంచ్ ఎండి జాహెద్, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ 10వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...

షాద్‌నగర్, ఏప్రిల్ 13, (ప్రభాతవార్త) : షాద్‌నగర్ పట్టణంలోని ఎమ్మార్సీ భవనంలో గురువారం టీఎస్‌యూటీఎఫ్ 10వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక టీఎస్‌యుటీఎఫ్ నాయకులు పథక ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు టీఎస్‌యూటీఎఫ్ నాయకులు మాట్లాడుతూ... ఉపాధ్యాయుల సమస్యలు వెంటనే పరిష్కారించాలని, బదిలీలు, పదోన్నతులు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పీఆర్సీ కమిటీ వేసి పెరుగుతున్న ధరలకు జీవన వ్యయాలకనుగుణంగా జీతాలను పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎన్.నర్సింలు, డబ్ల్యూ శ్యామలాదేవి, మండల అధ్యక్షుడు బి.కృష్ణయ్య, బి.సత్యం, పి.శేఖర్‌గౌడ్, పలిగి కృష్ణ, ఎల్.బాలయ్య, చంద్రశేఖర్, శివరాములు, సమత, లక్ష్మీదేవమ్మ, సురేందర్, పి.శ్రీనివాస్, వేణు పాల్గొన్నారు.

అప్పులబాధతో పురుగుల మందు సేవించి వ్యక్తి మృతి

దోమ.ఏప్రిల్ 13 ప్రభాతవార్త : అప్పుల బాదతో పురుగుల మందు సేవించి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిదిలోని దిర్సంపల్లి గ్రామంలో గురువారం నాడు జరిగింది.దోమ ఎస్ఐ విశ్వజన్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిదిలోని దిర్సంపల్లి గ్రామానికి చెందిన ఉప్పరి వెంకటేశ్ (24) తమ గ్రామములో రెండు ఎకరముల భూమిలో వ్యవసాయం చేశాడు.వర్షాకాలంలో వేసిన పంటలపైన వర్షం అదికంగా పడటంతో పంట నష్టం జరిగింది.పంటల సాగుకోసం తెలిసిన వారి దగ్గర సుమారుగా మూడు లక్షల వరకు అప్పు చేశాడు.వేసినపంటలు పండకపోవడంతో చేసిన అప్పులు అలాగే మిగిలి పోయాయి.దింతో అప్పులు ఎలా తీర్చాలని మనస్తాపంచెంది పొలము దగ్గరకు వెళ్ళి ఈ నెల 9 న తమ పంటల కోసం తెచ్చిన పురుగుల మందు సేవించాడు.స్ప్రుహకోల్పోయిన వెంకటేశ్‌ను గమనించి వెంటనే ప్రథమ చికిత్స కోసం కోస్గి పట్టణానికి తరలించారు.మరింత మెరుగైనవైద్యం కోసం మహబుబ్‌నగర్ లోని ఎస్‌విఎస్ ఆసుపత్రికి తరలించారు.చికిత్స పొందుతూ గురువారం నాడుమృతి చెందాడు.వెంకటేశ్ మృతి పై అన్న రమేశ్ తెలుపుతూ ఎవ్వరిపైన అనుమానం లేదని దోమ పోలిసులకు పిర్యాదు చేశాడు.ఈ విషయంపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్న దోమ ఎస్ఐ విశ్వజన్ తెలిపారు.

మృతి చెందిన వెంకటేశ్ కళ్ళు దానం చేసిన కుటుంబ సభ్యులు

పురుగుల మందు సేవించి మృతి చెందిన వెంకటేశ్ రెండు కళ్ళు ఇతరులకు ఉపయోగపడాలని కోరుతూ కుటుంబ సభ్యులు దానం చేశారు.రామాయమ్మ ఇంటర్‌నేషనల్ కంటి కేంద్రము,ఎల్‌వి ప్రసాద్ కంటి ఆసుపత్రి హైద్రాబాద్ వారికి కళ్ళ ను దానం చేసి అందరి మెప్పు పొందారు.

లక్ష్మాపూర్‌లో వీధి కుక్కల బెడద ..కుక్కల దాడిలో దుడ్డె మృతి

శామీర్‌పేట, ఏప్రిల్ 13, ప్రభాతవార్త
లక్ష్మాపూర్ గ్రామంలో కుక్కల బెడద తీవ్రంగ ఉండి మనుషులకు, పశువులకు, గొర్రెలు,మేకలకు ఇబ్బందికరంగ మారిందని, గ్రామపంచాయతీ వారు స్పందించి కుక్కల బెడదను తీర్చాలని లక్ష్మాపూర్ గ్రామ నాయకులు మంద స్వామి కోరారు. గ్రామ పరిధిలో కుక్కల దాడితో దుడ్డె మృతిచెందటంతో పలువురు భయాంధోళనకు గురవుతున్నారు. గురువారం మూడుచింతలపల్లి మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలోని ఇళ్ల పక్కనే ఉన్న పొలం వద్ద జయాల ప్రసాద్‌కు చెందిన పశువుల పాక వద్ద ఉన్న దుడ్డెపై వీధి కుక్కలు దాడి చేయటంతో మృతిచెందినట్లు ఆయన వివరించారు. ఎన్నో రోజుల నుంచి లక్ష్మాపూర్ గ్రామంలో కుక్కలు, కోతుల బెడద తీవ్రంగ ఉండి ఇబ్బందికరంగ మారిందని వాటిని గ్రామం నుంచి తరలించటానికి తగు చర్యలు తీసుకోవాలని గ్రామపంచాయతీ వారికి, సర్పంచుకు తెలుపటం జరిగిందని అయినా స్పందన లేదన్నారు. ఇకనైనా లక్ష్మాపూర్‌లో ఉన్న వీధి కుక్కలను గ్రామం నుంచి తరలించటానికి సమస్యను అరికట్టటానికి వెంటనే గ్రామ సర్పంచు, కార్యదర్శి, పాలకవర్గం స్పందించి గ్రామం నుంచి కుక్కలను తరలించటానికి తగు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. లక్ష్మాపూర్ గ్రామంలో వీధి కుక్కల, కోతులు విచ్చలవిడిగా సంచరిస్తూ ఇబ్బందికరంగ మారిందని, పిల్లలు, పెద్ద వాళ్లు కూడ ఇబ్బందులు పడాల్సి వస్తుందని పలువురు భయాందోళనకు గురవుతున్నారని మంద స్వామి పేర్కొన్నారు. గ్రామంలోని వీధుల్లో పిల్లలు ఆడుతుంటారని, అ

భవిష్యత్ దిక్సూచీ అంబేద్కర్ అందరివాడు

-నందిగామలో జయంతి వేడుకలకు భారీ ఏర్పాటు

నందిగామ మండల కేంద్రంలోని బాస్టాండ్ ముఖ్యకూడలి వద్ద అంబేద్కర్ విగ్రహాన్ని ముస్తాబు చేస్తున్న దృశ్యం

నందిగామ ఏప్రిల్13,ప్రభాతవార్త :

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ఎస్ అంబేద్కర్ ఒక కులం లేదా ఒక వర్గానికి ప్రతినిధి కాదని ఆయన అందరివాడని జడ్పీవైస్ చైర్మన్ ఈట గణేష్ ,నందిగామ సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డిలు అన్నారు. అంబేద్కర్ జయంతి వేడుకల్లో భాగంగా గురువారం నందిగామ మండల కేంద్రంలో బస్ స్టాండ్ ముఖ్యకూడలి వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని భారీ ఎత్తున ముస్తాబు చేశారు.జయంతి వేడుకలకు నీలి రంగు తోరణాలతో అందంగా అలంకరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... అంబేద్కర్‌ను అర్థం చేసుకునే విధానంలో మార్పు రావాలని అన్నారు. నందిగామ ముఖద్వారంలో అందరి ఆమోదంతో పున పతిష్టించిన భారీ అంబేద్కర్ విగ్రహం ప్రతి ఒక్కరిలోనూ స్ఫూర్తి కలిగిస్తుందని అన్నారు. అంతేకాకుండా సిఎం కెసిఆర్ నూతన సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టడం ,ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతంలో 125 అడుగుల భారీ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.గురువారం ఉదయం నందిగామ మండల కేంద్రంలో నిర్వహించే అంబేద్కర్ జయంతి వేడుకలకు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

అదిరిందయ్య శీనయ్య...

-మొన్న గులాభీ...నిన్న కమలం కండువా

నందిగామ ఏప్రిల్13,ప్రభాతవార్త :

నిన్నగాక మొన్న నందిగామ మండల కేంద్రంలో జరిగిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో గులాబీ కండువా వేసుకున్న నందిగామ గ్రామపంచాయతీ వార్డు మెంబర్ భర్త ,బిజెపి నాయకుడు గడ్డమీది శ్రీనివాస్ గురువారం తమ స్వంతగూటికి చేరారు.బీఆర్ఎస్ పార్టీలో సిఎం కెసిఆర్ ప్రవేశపెడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరి గులాబీ కండువా వేసుకున్నానని విలేఖర్ల సమావేశంలో భాహాటంగా చెప్పిన శ్రీనివాస్ తెల్లారిందే తడువు ప్లేటు ఫిరాయించి బిజెపి అగ్రశ్రేణి నేతలతో కలిసి కాశాయపు కండువా వేసుకొని పోజు ఇవ్వడం సర్వత్రా చర్చనీయంశమైంది.పూటకో పార్టీ మారుస్తూ పబ్బం గడిపే జంప్ జిలానీలోస్తున్నారు.నాయకులు తస్మాత్ జాగ్రత్త అని రాజకీయ విశ్లేషకులు బహాటంగా చెబుతున్నారు.ఏది ఎమైన నిన్న గులాబీ పార్టీ పాట పాడి విందు వినోదాలు....మర్గేమో నిన్న బిజెపి కమంలో చేరి కాషాయ కండువ వేసుకోవడంపై నందిగామలో చర్చనీయాంశమైంది.

మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

ఇఫ్తార్ విందులో పాల్గొన్న శ్రీనివాస్ యాదవ్

తలకొండపల్లి ఏప్రిల్13,ప్రభాతవార్త :

తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో ముస్లిం మైనారిటీ సొదరులు రంజాన్ ఉపవాస దీక్షలో భాగంగా బుధవారం సాయంత్రం ముస్లింసొదరులకు ఇఫ్తార్ విందును బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....గ్రామీణ ప్రాంతాల్లో కులమతాలకు అతీతంగా హిందూ ముస్లింలందరూ కలిసిమెలిసి పండుగలు జరుపుకుంటూ ఆత్మీయంగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు మూజీబుర్ రహమాన్,వెల్జాల్ జామియా మజీద్ కమిటీ ఉపాధ్యక్షుడు మహమ్మద్ సయ్యద్,జామియా మజీద్,ఇమాయ్ మహమ్మద్ ఇంతియాజ్,మైనారిటీ యువకులు సోదరులు,మొహమ్మద్ సమద్,దస్తగీర్, రషీద్, ఆరిఫ్, అబ్బాస్,సుభాన్,షఫీ,రహీం,రైతు సమన్వయ అధ్యక్షుడు నరేందర్ గౌడ్,గ్రామ కార్యదర్శి శరత్,మాజీ సర్పంచ్ బాలకిష్టయ్య,వార్డు సభ్యులు యాదయ్య,శ్రీరామ్,విజయ్ కుమార్,పెంటయ్య గౌడ్,జంగయ్య, బుచ్చయ్య,నాయకులు విష్ణువర్ధన్ యాదవ్,విజయ్ రెడ్డి,బోస్ వెంకటయ్య, కృష్ణయ్య,శ్రీకాంత్,మోహన్,లాల్,రాజు గుప్తా,సుధాకర్,రాజు, అంజి, జాఫ ర్,అజార్,జానీ,చెన్నకేశవులు,సుల్తాన్ ,సాయి, మల్లేష్, శ్రీరాములు,శేఖర్,రఫీక్,రహీం,ఖయ్యూం సోహెల్,ఫర్హాన్, రిజ్వాన్,ఆప్తాఫ్, చిన్నారులు,తదితరులు పాల్గొన్నారు.

ఇంటి నిర్మాణానికి ఉప్పల ట్రస్ట్ చేయూత

తలకొండపల్లి ఏప్రిల్13,ప్రభాతవార్త :

తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పూర్తి ఇండ్ల నిర్మాణంలో భాగంగా గురువారం నిరుపేద కుటుంబానికి చెందిన కటికే మహేందర్,కాకి జంగిలి ఇంటి నిర్మాణం కోసం జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ట్రస్ట్ ద్వారా ఇసుక,సిమెంట్, తదితర సామాగ్రిని అందజేశారు.ఈ సందర్భంగా ఆ నిరుపేద కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్,ఉప సర్పంచ్ ఏన్నం మోహన్ రెడ్డి,నాయకులు జానయ్య,యువ నాయకుడు బోదాసు,నరసింహ, కుమార్,తదితరులు పాల్గొన్నారు.

పడకల్ గ్రామంలో వైద్య శిబిరం

తలకొండపల్లి ఏప్రిల్13,ప్రభాతవార్త : తలకొండపల్లి మండల పరిధిలోని పడకల్ గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.శిబిరాన్ని సింగల్ విండో చైర్మన్ గట్ల కేశవరెడ్డి, ఎంపిటిసి రమేష్ ,యువ నాయకులు విజయ్‌లు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పడకల్ నిర్వహించిన ఉచితవైద్య శిబిరానికి మంచి స్పందన లభించిందని ఈ శిబిరంలో 392 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు.ఉచిత వైద్య శిబిరాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ యాదమ్మ,కల్వకుర్తి తాలూకా గౌడ సంఘం కన్వీనర్ అశోక్ గౌడ్,కో ఆప్షన్ మెంబర్ ఇమ్రాన్,పెద్దూరు ఎంపిటిసి రఘు,విఠల్,వార్డు మెంబర్లు సునీత ఎల్లయ్య,మాజీ ఉప సర్పంచ్ శ్రీశైలం యాదవ్,జగ్గారెడ్డి, రఘు,గుర్రపల్లి శీను,ఎంపిటిసి గోపాల్ రెడ్డి,భూపాల్ రెడ్డి,హరికిషన్ రెడ్డి,పర్వతాలు చందు రమేష్,చిన్న రవి,రమేష్,గిరిబాబు,నర్సి పెద్దలు యువకులు పాల్గొన్నారు.

అగ్నిమాపక వారోత్సవాలను జయప్రదం చేయాలి : ఎంపీడీఓ పాండు

కొడంగల్,ఏప్రిల్ 13ప్రభాతవార్త : తెలంగాణా రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక సేవల శాఖ అద్వర్యంలో నిర్వహించనున్న అగ్నిమాపక వారోత్సవాలను జయప్రదం చేయాలని ఎంపీడీఓ పాండు అన్నారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో అగ్నిమాపక సిబ్బందితో కలిసి అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్‌ను విడుదల చేశారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతు విద్యుత్ ద్వారా సంభవించే అగ్ని ప్రమాదాలు, జాగ్రత్తలు తదితర అంశాలపై వారోత్సవాల్లో అగ్నిమాపక సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పిస్తారని తెలిపారు.అగ్నిమాపక సిబ్బంది సూచనలు, సలహాలు పాటిస్తూ అగ్ని ప్రమాదాల నివారణకు కృషి చేయాలన్నారు.ఈనెల 14 నుంచి 20వ తేది వరకు నిర్వహించే అగ్నిమాపక వారోత్సవాల్లో వివిధ ప్రాంతాల్లో ఫైర్ సిబ్బంది అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది,ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చేవెళ్ల పార్లమెంట్ బరిలో కార్తీక్‌రెడ్డి పోటీ ఖాయం

-ఏ పార్టీ నుండైనా..గెలుపును ఎవరూ ఆపలేరు
-చేవెళ్ల గడ్డ ఎప్పుడు మరువదన్నా..మళ్లీ రా..అన్నా..

చేవెళ్ల, ఏప్రిల్ 13, ప్రభాతవార్త

చేవెళ్ల పార్లమెంట్ నియోజవర్గంలో చేవెళ్ళ చెల్లెమ్మ తనయుడు పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి పోటీ చేయడం ఖాయమని తెలుస్తుంది. ఏ పార్టీనుండైనా పోటీ చేసినా నీ గెలుపును ఎవరూ ఆపలేరంటూ చేవెళ్ల పార్లమెంట్ నియోజవర్గంలోని జనం కార్తీక్‌రెడ్డికి బరోసాను అందిస్తున్నారు.చేవెళ్ల గడ్డ ప్రజలకు కార్తీక్ రెడ్డి కుటుంబంకు గల సంబందితే ఇందుకు నిదర్శనం. ఎన్నికల్లో పోటీ చేయాలని నాయకులు కోరడం సర్వ సాధారణం కాని చేవెళ్ల పార్లమెంట్ బరిలో నీవు రానున్న ఎన్నికల్లో పోటీ చేయాలని జనం పట్టుబట్టడం విచిత్రం. జనం సమస్యలు తెలుసుకుని తీర్చే నాయకున్ని మాత్రమే జనం కోరుకుంటున్నరని స్పష్టంగా తెలుస్తుంది. ఏ ఫంక్షన్‌లోకి వెళ్లిన, ఏ దావత్‌కి వెళ్లిన, ఏ గ్రామానికి వెళ్లిన చేవెళ్ల పార్లమెంటుకు నీరు రావాలన్న అంటూ జనం కోరుతుండం కన్పిస్తుంది. చేవెళ్ల పార్లమెంట్‌కు 2009లో జరిగిన ఎన్నికల్లో కేంద్ర మాజీ మంత్రి జైపాల్‌రెడ్డిని పోటీ చేసేందుకు అవకాశం ఇచ్చి నీ సీటును త్యాగం చేసిన సంగతి నీవు మరిచినా మెము మరువలేమని జనం నెమరు వెసుకుంటున్నారు. 2014లో జరిగిన చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ సెంటిమెంటులో భాగంగా టిఆర్ఎస్ అభ్యర్ది చేతిలో స్వల్ప మెజార్టీతో ఓడిపోయారు. 2019లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అదిష్టానం తీసుకున్న నిర్ణయంకు కట్టుబడి ఉండి, మాజీ ఎంపి కోండ విశ్వేశ్వర్‌రెడ్డి కోసం నీ సీటును త్యాగం చేసిన సంఘటలను జనంకు గుర్తుందని, రానున్న ఎన్నికల్లో మాత్రం చేవెళ్ల పార్లమెంట్ బరిలో పోటీ చేయాల్సిందేనని జనం పట్టుబడుతుండటం జనంలో కార్తీక్‌రెడ్డికి గల బలం అర్థమౌతుంది. జనం కోసం తపించే నాయకున్ని నాయకులు వదులుకుంటారెమో కాని జనం మాత్రం వదులుకోరని తెలుస్తుంది.ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో కార్తీక్‌రెడ్డి తనదైన శైలీలో పావులు కదుపుతున్నట్లు తెలిసింది. జనం కొరుతుండటంతో పోటీ చేసేందుకు రంగం చేసుకుంటున్నట్లు తెలిసింది. రాబోయో ఎన్నికల్లో తప్పకుండా పోటీ చేయాలని గట్టి నిర్ణయంతో ఉన్నట్లు తెలిసింది. చేవెళ్ల పార్లమెంట్ బిరలో ఎంపి రంజీత్‌రెడ్డి రానున్న ఎన్నికల్లో పోటీ అనాసక్తీ చూపిస్తున్నట్లు తెలుస్తుంది. ఎంపి రంజీత్‌రెడ్డి పార్లమెంట్ కంటే అసేంబ్లీకి పోటీ చేసేందుకు సిద్దంగా ఉన్నట్లు తెలిసింది. పట్లోళ్ల కార్తీరెడ్డికి అన్ని పార్టీల్లో ఉన్న నాయకులతో పాటు జనంతో నెరుగా సంబందాలు ఉండటం మూలంగా ఎన్నికల్లో పోటీ చేస్తే గెలుపు ఖాయమని పలువురు తమ అభిప్రాయంను వ్యక్తం చేస్తున్నారు.

ఎబివిపి ఆధ్వర్యంలో రక్తదానం

రక్తదానంతో ఒక నిండు ప్రాణాన్ని కాపాడోచ్చు : సిఐ లక్ష్మిరెడ్డి

అంబేద్కర్, భారతమాత చిత్రపటాలకు పూలమాల వేసి రక్తదాన కార్యాక్రమాన్ని ప్రారంభిస్తున్న సిఐ లక్ష్మిరెడ్డి,షాపూరం శ్రీకాంత్ తదితరులు

మొయినాబాద్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త :

రక్తదానంతో ఒక నిండు ప్రాణాన్ని కాపాడోచ్చని, రక్తదానం చేయడానికి యువకులు ముందుకు రావాలని మొయినాబాద్ మండల సిఐ లక్ష్మిరెడ్డి అన్నారు. గురువారం మొయినాబాద్ మండలంలోని పద్మావతి గార్డెన్‌లో డా.బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా ఎబివిపి ఆధ్వర్యంలో ఎబివిపి రాష్ట్రనాయకులు శాపూరం శ్రీకాంత్ అధ్యక్షతన రక్తదానం కార్యాక్రమం నిర్వహించారు. ఈ కార్యాక్రమానికి ముఖ్యఅతిథిలుగా మండల సిఐ లక్ష్మిరెడ్డ హజరయ్యారు, వారు ఏర్పాటుచేసిన డా.అంబేద్కర్ మరియు భారతమాత ఫోటోలకు పూలమాలు వేసి నివాళ్ళు అర్పించి ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ రక్తదానం చేస్తే ఒక ప్రాణాన్ని కాపాడినవారౌతారని, యువత రక్తదానం చేయడానికి ముందుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యాక్రమం డా.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేయడం ఎంతో గొప్ప నిర్ణయం అని అన్నారు, ఈ రక్తదానం కార్యాక్రమం నవభారత నిర్మాత, రాజ్యాంగ ప్రదాత డా.బి.ఆర్ అంబేద్కర్ గారు అందరి వాడని, ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు,ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల యువకులు, ఎబివిపి నాయకులు, అంబేద్కర్ సంఘాల నాయకులు పెద్దఎత్తున 150 మంది యువకులు పాల్గొని ఈ కార్యాక్రమాన్ని విజయవంత చేశారని అన్నారు, రక్తదానం చేసినవారు ప్రాణదానం చేసినట్లు అవుతుందని అన్నారు.ఈ కార్యక్రమానికి వచ్చి మమల్ని ప్రోత్సహించిన మండల సిఐ లక్ష్మిరెడ్డి, ఎస్సై ప్రణేయ్‌తేజ్‌లకు ప్రత్యేకంగా దన్యవాధాలు తెలిపారు, ముదిగోండ ప్రభాకర్ 35 సార్లు రక్తదానం చేశానని ప్రతి ఒక్కరికి రక్తదాన సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డా.శశిధర్, ఎబివిపి నగర సహాయకార్యదర్శి కావలి శ్రీకాంత్, ఎస్సి సెల్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యాక్షుడు బంటు జ్ఞానేశ్వర్, మాజి ఎంపీటీసి మక్బుల్, నల్లూరి మనికంత, సిఎచ్ సాయి, గోపికాంత్, నరేష్ చారి, శ్రీనివాస్, శివ గడ్డం అజయ్, చిల్కూర్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కాడిగళ్ల అశోక్, కాడిగళ్ల విజేయ్ మరియు అంబేద్కర్ సంఘం నాయకులు, మాల స్వామి తధితరులు పాల్గొన్నారు.

ఆకాశమంత అంబేద్కర్‌డిని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలి

-మహాత్మా జ్యోతిరావు పూలే జాతీయ అవార్డు గ్రహీత బింరాజ్

చేవెళ్ల, ఏప్రిల్ 13, ప్రభాతవార్త

బిఆర్ అంబేద్కర్ ఏ అణగారిన పేద వర్గాల కోసం, ఏ మహిళా హక్కుల కోసం, కార్మికుల హక్కుల కోసం, అర్ధికంగా వెనుకబడిన వర్గా అభ్యున్నతి కోసం రాజ్యాంగంను రాసిన అకాశమంత అంబేద్కర్‌ను ప్రతి ఒక్కరు సూర్తిగా తీసుకోవాలని మహాత్మా జ్యోతిరావు పూలే జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ దేవనూర్ బీంరాజ్ అన్నారు. ఏప్రిల్ 14న బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని 125 అడుగుల అంబేద్కర్ విగ్రహంను అవిష్కరణను ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని మహాత్మా జ్యోతిరావు పూలే జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ దేవనూర్ బీంరాజ్ పిలుపునిచ్చారు. రాజ్యాంగంలో రాసిన వాటిని సక్రమంగా అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రాజ్యంగంలో పోందుపరిచిన అంశాలనే సరిగ్గా అమలు కాకుండా చూడటం ఎంత వరకు సవంజసమన్నారు. రాజకీయ అవసరాల కోసం సరిగ్గా అమలు చేయడంలేలదన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన 125 అడుగుల విగ్రహం కంటే ముందు బడుగు బలహీన పేద వార్గల అభ్యున్నతి కోసం ఇంకా చాలా చేయాల్సి ఉందని, దేవంలో అతిపెద్ద విగ్రహంను స్థాపించి నప్పుడు రాష్ట్ర పేద ప్రజల అర్ధిక స్థితిగతులు మెరుగు పరుచాల్సిన అవశ్యకత ఉందన్నారు. బహుజన పేద వర్గాల ప్రజల అర్ధిక స్థితిగతుల మెరుగుపడకుంటే ఏర్పాటు చేసిన 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం ఒట్ట కోసమా లేక సోంత గుర్తింపు కోసమాఅని ప్రశ్నించారు.ఎస్సీ,ఎస్టీ పేద వర్గాలకు మూడు ఎకరాల భూమి పంపకంలో ముందుకు వెళ్లాలని, పేద వర్గాల సాగు చేసుకుంటున్న అసైన్డ్ భూములకు పట్టా భూములుగా పరిగణించి పట్టా దృవపత్రాలు అందజేస్తామని చేప్పిన ప్రభుత్వం ఇప్పటి వరకు అచరణలో పెట్టలేదన్నారు. బిఆర్ అంబేద్కర్ విగ్రహ స్థాపన హమి 2016లో జరిగిన మేదావుల నిరసన మెరకో దేశానికి దీక్ష చూచిగా ఉండాలనే 2023లో విగ్రహ స్థాపన అమలౌతుందన్నారు. దేశంలో అత్యంత పేద్ద విగ్రహం ఏర్పాటు చేయడం సంతోషమే కాని అంతకుంటే ఎక్కువ పేదవర్గాలైన ఎస్సీ,ఎస్టీ,బిసి మైనార్టీలకు దగ్గరవ్వాలని సూచించారు.

ఖమ్మం జిల్లా దుర్ఘటనపై బీఆర్ఎస్ పార్టీ నాయకులపై హత్య కేసు నమోదు చేయాలి

-గడ్డం శేఖర్ యాదవ్

శంషాబాద్ ఏప్రిల్13,ప్రభాతవార్త :

బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లాలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో జరిగిన దుర్ఘటనపై ఆ పార్టీ నాయకులపై హత్య కేసు నమోదు చేయాలని శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు వెనుక ముందు చూసుకోకుండా విచక్షణారహితంగా టపాసులు పేల్చడంతో ఓ గుడిసేకు నిప్పంటించుకుని గ్యాస్ సిలిండర్లు పేలి ఇద్దరు మృతి చెందాడంతో పాటు పలువురు తీవ్రంగా గాయపడిన దుర్ఘటనలో పోలీస్ అధికారులు వెంటనే స్పందించి బాధ్యులైన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ పార్టీ నాయకుల ఆర్భాటం అతి ఉత్సాహం కారణంగా అనేక కుటుంబాలు వీధిన పడ్డాయని అనేక మంది క్షతగాత్రులై చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నారని శేఖర్ యాదవ్ పేర్కొన్నారు.దీనికి పూర్తి బాధ్యత వహించి బీఆర్ఎస్ పార్టీ నాయకులపై హత్య కేసు నమోదు చేయడంతో పాటు బాధితుల కుటుంబానికి కోటి రూపాయల పరిహారం అందజేయాలని శేఖర్ యాదవ్,రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

శ్మశానవాటికలో నూతన బోరు మోటర్ ఏర్పాటు

కొడంగల్,ఏప్రిల్ 13ప్రభాతవార్త

కొడంగల్ మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డులో గల స్మశాన వాటికలో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అద్వర్యంలో గురువారం నూతన బోరు డ్రిల్లింగ్ చేపట్టినట్లు మున్సిపల్ 2వ వార్డు కౌన్సిలర్ మధుసుదన్‌యాదవ్ తెలిపారు.స్మశానవాటిక ప్రహరిగోడ నిర్మాణంతో పాటు మౌలిక సదుపాయాల కల్పన కోసం ఎమ్మెల్యే రూ.1కోటి నిధులు మంజూరీ చేసినట్లు తెలిపారు.ఆయా నిధుల నుంచి నూతన బోరు డ్రిల్లింగ్ చేపట్టినట్లు మున్సిపల్ కౌన్సిలర్ తెలిపారు.స్మశానవాటిక అభివృద్ధికి గాను ఎమ్మెల్యే నిధులు మంజూరీ చేయడం పట్ల కాలనీవాసులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

చేవెళ్ల మండల కేంద్రంలోని చేవెళ్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ఆర్ధిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరిష్‌రావును మోమోంటో, శాలువాతో ఘనంగా సన్మానించిన చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య, డిసిసిబి చైర్మన్ పి.క్రిష్ణారెడ్డి, నాయకులు మర్పిల్లి క్రిష్ణారెడ్డి తదితరులు (చేవెళ్ల – ప్రభాతవార్త)

క్రమశిక్షణతోనే జీవితంలో ఉన్నతస్థితి

-జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మెన్ సత్తు వెంకటకమణారెడ్డి

మాట్లాడుతున్న జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మెన్ సత్తు వెంకటకమణారెడ్డి

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:

క్రమశిక్షణతో కూడిన విద్యాబ్యాసం ద్వారానే విద్యార్థులు ఉన్నత స్థితికి చేరుకోవడం సాధ్యమవుతుందని జిల్లా గ్రంంథాలయ సంస్థ చైర్మెన్ సత్తు వెంకట రమణారెడి అన్నారు.మున్సిపాలిటీ కేంద్రంలో గురువారం వైష్ణవి గార్డెన్స్‌లో జరిగిన కార్తికేయ డిగ్రీ,జూనియర్ వార్షికోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొనని పట్టుదలతో చదివిలే అత్యున్నత శిఖరాలను అదికోహించవచ్చన్నారు.వికలువలు విషయాలతో కూడిన చదువు మనిషికి దారిచూపడంతో పాటు,ఆదర్శంగా నిలబెడుతుందన్నారు.గ్రామీణ ప్రారంతాలకు చెందిన అనేకమంది నేడు ప్రభుత్వంలో సేవలు అందిస్తున్నారని వారిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.తల్లిదండ్రులు తమ కడుపులు మార్చుకొని తమ పిల్లలను చదివిస్తున్నారని,వారికళను నెరవేర్చాల్సిన భాద్యత విదార్థులపై ఉందన్నారు.విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.కార్యక్రమంలో కళాశాల ప్రెన్సిపాల్ పాండురంగారెడ్డి,డైరక్టర్లు చంద్రకాంత్,వెంకటేశం గౌడ్,రాజేందర్,అద్యాపకులు,విద్యార్థులు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

రాస్మల్లగూడ కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక

రాస్మల్లగూడ గ్రామ నూతన కమిటీని అభినందిస్తున్న వీర్లపల్లి శంకర్.

షాద్‌నగర్, ఏప్రిల్ 13, (ప్రభాతవార్త) :

ఫరూఖ్‌నగర్ మండలంలోని రాస్మల్లగూడ కాంగ్రెస్ గ్రామ కమిటీని గురువారం పార్టీ సీనియర్ నాయకుడు శివరాములు కురవ ఆధ్వర్యంలో ఫరూఖ్‌నగర్ మండల అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్ సమాక్షంలో నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన గ్రామ అధ్యక్షుడు కె.రాజేష్‌రెడ్డిని, ఉపాధ్యాక్షుడు డి.వెంకటయ్య, కోశాధికారి ఎం. మహేందర్ తదితర సభ్యులను టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... పార్టీ కోసం కష్టపడే ప్రతి నాయకుడిని పార్టీ గుర్తిస్తుందని, ప్రతి ఒక్కరు పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా నూతన గ్రామ కమిటీ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు బాబర్‌ఖాన్, పట్టణ అధ్యక్షుడు కె.చెన్నయ్య, సీనియర్ నాయకుడు ఐఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఘు, మాధవులు, బుడ్డా, నర్సింహా, ఆశోక్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

15న విద్యుత్ సరఫరాలో అంతరాయం

కొడంగల్,ఏప్రిల్ 13ప్రభాతవార్త

కొడంగల్ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో నిర్వహణ పనుల దృష్ట్యా ఈనెల 15న శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్‌శాఖ ఏడీఈ నవీన్‌కుమార్ తెలిపారు. కొడంగల్ మండలంలోని పెద్దనందిగామ,రావులపల్లి,టేకుల్‌కోడ్,బొంరాస్‌పేట్ మండలంలోని హంసాన్‌పల్లి, దుద్యాల,కోస్గీ మండలంలోని సర్జఖాన్‌పేట్ తదితర సబ్‌స్టేషన్‌ల పరిధిలోని గ్రామాల్లో ఉదయం 7 గంటల నుంచి 11:45 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు.అలాగే ఈనెల 16న ఆదివారం కొడంగల్ సభ్‌స్టేషన్ పరిధిలోని కొడంగల్ ఫీడర్,కొడంగల్ ఎస్ఎస్,పెద్దనందిగామ,పర్సాపూర్, రావులపల్లి,టేకుల్‌కోడ్,బొంరాస్ మండలంలోని దుద్యాల ఫీడర్‌ల పరిధిలోని గ్రామాల్లో ఉదయం 7 గంటల నుంచి 11:45 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు.ఇందుకుగాను విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఏడీఈ తెలిపారు.

చెన్నారం గ్రామంలో కంటి వెలుగు ప్రారంభం

తలకొండపల్లి ఏప్రిల్13,ప్రభాతవార్త :

ప్రతి ఒక్కరూ కంటి వెలుగు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ స్వప్న భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు.గురువారం తలకొండపల్లి మండల పరిధలోని చెన్నారంలో సర్పంచ్ స్వప్న భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కంటి వెలుగు పథకం ద్వారా ఎంతో కళ్లలో వెలుగు నిండుతున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మల్యానాయక్,జ్యోతి ,సునీత,చందు,పంచాయతీ సెక్రెటరీ శేఖర్,డాక్టర్ స్నేహ,ఏఎన్ఎం రాజేశ్వరి, ఆశవర్కర్లు, శివలక్ష్మి, యాదమ్మ,సిస్టర్స్,కో ఆప్షన్ సభ్యుడు సంధ్యా నాయక్,బీఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ రాములు,గోపాల్ రెడ్డి,మహిళలు ,గ్రామపెద్దలు,పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో అక్షరభ్యాసం

తలకొండపల్లి ఏప్రిల్13,ప్రభాతవార్త :

తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అక్షరభ్యాసం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ సీనియర్ నా

అంబేద్కర్ జయంతి ఏర్పాట్లును పరిశీలించిన దళిత ప్రజాసంఘాల నాయకులు

తాండూరు టౌన్ ఏప్రిల్13,ప్రభాతవార్త :
తాండూరు పట్టణంలో దళిత ప్రజాసంఘాల జెఐఏమ్ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా శుక్రవారం భారీ ర్యాలీని పాత ఎడ్ల బజార్లులో బహిరంగ సభని నిర్వహిస్తున్నారు.దీంతో గురువారం అంబేద్కర్ జయంతి ఏర్పాట్లును దళిత ప్రజాసంఘాల నాయకులు పరిశీలించి మాట్లాడారు... తాండూరు పట్టణంలో నిర్వహిస్తున్న అంబేద్కర్ జయంతి వేడుకలకు నియోజకవర్గంలో ఉన్న మేధావులు, ప్రజలు,ప్రజాసంఘాల నాయకులు దళిత సంఘాల నాయకులు అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు ఎస్సి ,ఎస్టీ ,బిసి ,మైనార్టీ సంఘాల నాయకులు వివిధ పార్టీల రాజకీయ నాయకులు ,ప్రజాప్రతినిధులు,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్,ఏర్పుల చంద్రప్ప,కెఎస్పిఎస్ జిల్లా కన్వీనర్ ఎమ్మార్పిఎస్ మాజీ జిల్లా అధ్యక్షుడు మెట్లీ ఆశన్న ,ఎస్సి, ఎస్టి,బిసి మైనార్టీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షు డు కొతూనతరు చంద్రయ్య,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు యు బుగ్గప్ప క్రిస్టయన్ జేఏసి నాయకుడు కలిమెల దేవదాస్,తాండర్ మండల ఎమార్పిఎస్ ఎంఎస్పి ఇన్‌చార్జీ నర్సింలు,తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలి

టిపిఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ తీర్మాణానికి అమోదం తెలుపుతు ఎంపిడివోకు అందజేస్తున్న కార్యదర్శులు

నందిగామ ఏప్రిల్13,ప్రభాతవార్త :
జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రేగ్యూలరైజ్ చేయాలని ,ఓపిఎస్‌లను జేపిఎస్‌లుగా రెగ్యూలరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం టిపిఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ తీర్మాణానికి నందిగామ మండలం పంచాయతీ కార్యదర్శులు మద్దతు ప్రకటించారు.టిపిఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ వెలువరించిన తీర్మాణాన్ని అనుసరిస్తూ జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ప్రోబెషన్ పిరియడ్ నాలుగేళ్ల పూరైయిందని పేర్కొన్నారు.వీరందరని జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగూలరైజ్ చేయాలని ఓపిఎస్‌లను జేపిఎస్‌లుగా,వీరి ప్రోబెషనరీ కాలం మొత్తాన్ని నియామక తేదిని అనుసరించి సర్వీస్ కాలంగా పరిగణించాలని ఎకగ్రీవంగా తీర్మానించారని నందిగామ మండల జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో బాల్ రెడ్డి,కార్యదర్శులు మల్లిఖార్జున రెడ్డి,శ్రీనివాస్ చారి,ప్రదీప్,హామిద్,కణ్ణ శ్రీనివాస్,రాజేందర్, గీత,అనిత, తదితరులు ఉన్నారు.

రేవంత్ రెడ్డిని కలిసిన గుజ్జల మహేష్

తలకొండపల్లి ఏప్రిల్13,ప్రభాతవార్త :
టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు గుజ్జుల మహేష్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రవికాంత్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు నిడదవెల్లి తిరుపతి కాటిక నరేష్, ముదిరాజ్ ఎస్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు రమేష్ నాయక్, యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శివకుమార్ గౌడ్,శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

షీ టీమ్స్‌పై విద్యార్థులకు అవగాహన

షీ టీమ్స్‌పై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:
ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం షీ టీమ్స్‌పై మహిళాసాధికారత విభాగం,ఎన్ఎస్ఎస్ 1,2 విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో విదార్థినీవిద్యార్థులకు అవగాహన కల్పించారు.షీ టీం ఇబ్రహీంపట్నం డివిజన్ నుండి జి.శ్రీనివాస్,పి హెచ్.ఎల్లమ్మ,హెచ్.కుమార్‌లు విద్యార్థులకు ధూమపానం,మద్యపానం,డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలలు అదేవిదంగా,సైబర్ క్రైం,మహిళలపై జరిగే అకృత్యాలు,అత్యాచారాలు వంటి పలు అంశాలపై అవగాహన కల్పించారు.షీ టీం అధికారులు మాట్లాడుతూ బాలికల భద్రతే షీ టీమ్స్ లక్ష్యమన్నారు. కళాశాలలో కాని,బయట ఏక్కడైన ఆకతాయిలు మహిళలను భయాందోళనలకు గురిచేసిన,వేదించిన వెంటనే టోల్‌ఫ్రి నెంబర్:100,చైల్డ్‌లైన్ నెంబర్:1098,సైబర్ క్రైం నెంబర్-1930. వాట్స్‌ఆప్ రాచకొండ-9490617111 ద్వార ఫిర్యాదు చేయవచ్చన్నారు.మహిళాసాదికరత సమన్వయ కర్త శ్రీలక్ష్మి,ఎన్ఎస్ఎస్ 1,2 సమన్వయకర్తలు జె.అనిత,మల్లికార్జున్‌లు ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో విద్యార్థినీవిద్యార్థులు,ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి జన్మదినం సందర్భంగా 15న పడిపూజ

శంషాబాద్ ఏప్రిల్13,ప్రభాతవార్త :
కలియుగ దైవం శ్రీ అయ్యప్ప స్వామి జన్మదినాన్ని పురస్కరించుకొని శంషాబాద్ అయ్యప్ప దేవాలయంలో ఈనెల 15వ తేదిన పడిపూజ నిర్వహించనున్నట్లు అయ్యప్ప సేవా సమితి ఓ ప్రకటనలో తెలిపింది.శనివారం తెల్లవారుజామున 5గంటలకు గణపతి హోమం ఉదయం 6గంటలకు అభిషేకం,ఏడు గంటలకు అయ్యప్ప పడిపూజ ఉంటుందని తెలిపారు.ఉదయం 9గంటలకు అన్నప్రసాద వితరణ చేయడం జరుగుతుందని తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని వారు వివరించారు.

ఆయుష్ ఆసుపత్రి, కేంద్రీయ ఔషధ గిడ్డంగి భవన నిర్మాణాలకు శంకుస్థాపన

-పాల్గొన్న మంత్రి హరీష్‌రావు

వికారాబాద్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:
జిల్లా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు గురువారం వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు వికారాబాద్ జిల్లా కేంద్రంలోని అనంతగిరిలో ఆయుష్ ఆసుపత్రి, కేంద్రీయ ఔషద గిడ్డంగి భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. రూ.7.50 కోట్ల వ్యయంతో 50 పడకల ఆయుష్ ఆసుపత్రి నిర్మాణ ప ఎలకు, రూ.3.6 కోట్లతో కేంద్రీయ ఔషధ గిడ్డంగి నిర్మాణానికి విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డితో కలిసి శంకుస్థాపనలు చేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో 280 అదనపు పడకల విస్తీర్ణంతో నిర్మిస్తున్న భవన నిర్మాణ పనులు పరిశీ లించారు. ఇట్టి పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు మంత్రి ఆదేశించారు. అంతకుముందు మంత్రులు అనంతగిరిలోని శ్రీ అనంత పద్మనాభ స్వామిని దర్శించుకున్నారు. మంత్రుల రాకను పురస్కరించుకుని ఆలయ అర్చకులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం మంత్రులకు వేదేశ్వ రణతో ఆశీర్వచనం చేసి జ్ఞాపికను అందజేశారు. వికారాబాద్ పట్టణంలోని ఎన్నెపల్లిలో ఈషా ప్రైవేటు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని మంత్రి హరీష్ రావు, విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిలు ప్రారంభించారు. తదనంతరం మర్పల్లి మండల కేంద్రంలో జరిగే బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి వెళ్లారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్, పరిగి, కొడంగల్, చేవెళ్ల శాసన సభ్యులు మెతుకు ఆనంద్, కొప్పుల మహేష్‌రెడ్డి, పట్నం నరేందర్ రెడ్డి, కాలె యాదయ్య, జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, జిల్లా ఎస్పీ కోటిరెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మ, వైద్య విద్యా శాఖ సంచాలకులు రమేష్‌రెడ్డి, బీసీ కమిషన్ సభ్యులు శుభ్రత్‌పటేల్,మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల,జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ విజయ కుమార్,ఎంపీపి చంద్రకళ, ప్రజాప్రతినిధులు, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆయుష్ ఆసుపత్రి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి హరీష్‌రావు, సబితా ఇంద్రారెడ్డి

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందరివారు

షాబాద్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త :
భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందరివాడని ఆయన అడుగుజాడల్లో అందరం నడుద్దామని ఎమ్మెల్యే కాలె యాదయ్య, ప్రజాగాయకుడు గద్దర్ తెలిపారు. గురువారం షాబాద్ మండల పరిధిలోని బోడంపహాడ్ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి ఉత్సవాల కార్యక్రమానికి రిటైర్డ్ ఏఐఎస్ ఆఫీసర్ పీఎస్ఎన్ మూర్తి, జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి, దళిత స్త్రీశక్తి నేషనల్ కన్వీనర్ గడ్డం ఝాన్సీ, తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ భాగ్యలక్ష్మి, ప్రజాగాయకురాలు విమలక్క, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పామెన భీంభరత్, నాయకులు దేశమోళ్ల ఆంజనేయులు, సున్నపు వసంతం, నర్సింలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం ప్రజాగాయకులు గద్దర్, విమల్క ఆట పాటలతో గ్రామం మార్మోగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... అణగారిన కులంలో పుట్టిన అంబేద్కర్ నవసమాజస్థాపన కోసం అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా భారత రాజ్యాంగాన్ని రచించారు. అంబేద్కర్ భావితరాలకు ఆదర్శమన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారు. అంబేద్కర్ అడుగుజాడల్లో నేటి యువత నడిచి నవసమాజాన్ని నిర్మిద్దామన్నారు. కుల వివక్ష నిర్మూలనకు ఆయన కృషి ఎవరు మరువలేదని, కులమతాలకతీతంగా సమాజాన్ని రూపుదిద్దే విధంగా ఆయన తీసుకున్న నిర్ణయాలు గొప్పవని కొనియాడారు. ఈకార్య క్రమంలో సర్పంచ్ కిష్టారెడ్డి, ఎంపీటీసీ సరళరాంచంద్రారెడ్డి, గ్రామస్థులు సుధాకర్‌రెడ్డి, చెన్నయ్య, చిన్నయ్య, ఇనాయత్, సూర్యప్రకాష్ తదితరులు ఉన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎమ్మెల్యే, జడ్పీటీసీ

-కేశవగూడలో నూతన అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ....

మండల పరిధిలోని కేశవగూడలో అంబేద్కర్ నూతన విగ్రహాన్ని ఎమ్మెల్యే కాలె యాదయ్య, జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కవితానర్సింలు, ఎంపీటీసీ మధుకర్‌రెడ్డి, గ్రామస్థులు ఉన్నారు.

అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి

-కౌన్సిలర్ చెన్నం అశోక్

శంషాబాద్ ఏప్రిల్13,ప్రభాతవార్త :
రాజ్యాంగ నిర్మాత భావితరాలకు మార్గదర్శకుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని శంషాబాద్ మున్సిపల్ చిన్న గోల్లపల్లి కౌన్సిలర్ చెన్నం అశోక్ పిలుపునిచ్చారు.డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ట్యాంక్ బండ్ వద్ద నిర్మించిన 125 అడుగుల విగ్రహాన్ని జాతికి అంకిత చేస్తున్న సందర్భంగా ఆయన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అన్ని వర్గాల ప్రజలకు మార్గదర్శకంగా నిలిచిందని అశోక్ పేర్కొన్నారు. అంబేద్కర్ నిస్వార్థంగా రచించిన రాజ్యాంగంలో పొందుపరిచిన అనేక అంశాలు నేటికి కళ్లకు కట్టినట్టు కనిపిస్తుంటాయని సమాజంలో ఎక్కడ ఎవరిపై అన్యాయం జరిగినా వారిని శిక్షించే విధంగా చట్టాలను రూపొందించడం జరిగిందన్నారు.దేశంలో పుట్టిన ప్రతి మనిషికి తన హక్కులను పొందడంతో పాటు ఇతరులకు కీడు చేయకుం డా ఉండే విధంగా రాజ్యాంగ రచన చేశారని కొనియాడారు.ప్రపంచ గర్వించ దగిన నేత మన అంబేద్కర్ భారత జాతిక ఆదర్శ పురుషుడని ఆయన జయంతి వేడుకలను వాడవాడలా ఘనంగా నిర్వహించాలని సూచించారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తున్న తిరుపతిరెడ్డి

కొడంగల్,ఏప్రిల్ 13ప్రభాతవార్త
టీపీసీసీ అధ్యక్షులు మల్కాజిగిరి ఎంపీ రేవంత్‌రెడ్డి సహకారంతో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రేస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి చేతుల మీదుగా లబ్దిదారులకు పంపిణీ చేశారు.గురువారం స్థానిక రేవంత్‌రెడ్డి స్వగృహంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కొడంగల్ నియోజకవర్గంలోని కొడంగల్,బొంరాస్‌పేట్,దౌల్తాబాద్ మండలాలకు చెందిన 7గురు లబ్దిదారులకు రూ.1,66,000 సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు.అందులో బొంరాస్‌పేట్ మండలం కొత్తూర్ గ్రామానికి చెందిన డి.ఇస్వప్పకు రూ.60,000 ,చౌదరపల్లి గ్రామానికి చెందిన కవిత కుటుంబ సభ్యులకు రూ.18,000, తుంకిమెట్ల గ్రామానికి చెందిన నరేష్‌కు రూ.7500,దౌల్తాబాద్ మండలంలోని గోకఫసల్వాద్ గ్రామానికి చెందిన షమీద్‌కు రూ.22,500,దౌల్తాబాద్ మండల కేంద్రానికి చెందిన నర్సమ్మకు రూ.10,000,కొడంగల్ మండలంలోని హస్నాబాద్ గ్రామానికి చెందిన ఆశప్పకు రూ.27,000 సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరీ కావడం జరిగిందన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతు కాంగ్రేస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడు అండగా ఉంటామని,కార్యకర్తలకు ఏ అపద వచ్చినా ఆదుకునేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.అనారోగ్యంతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారి వైద్య ఖర్చుల నిమిత్తం టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సహకారంతో మంజూరీ కావడం జరిగిందన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు ఎండీ.యుసుఫ్,నందారం ప్రశాంత్, కొడంగల్ నయ్యూం,ఆసీఫ్‌ఖాన్,నర్సిములుగౌడ్, రాజేష్‌రెడ్డి,జయక్రిష్ణ, వెంకట్రాములుగౌడ్,బోడి వెఎంకట్‌రెడ్డి,వెంకట్రావ్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి హరీష్‌రావుకు ఉపాధిహామీ కాంట్రాక్ట్ ఉద్యోగులు వినతి

మంత్రి హరీష్‌రావుకు వినతిపత్రం ఇస్తున్న ఉపాధిహామీ కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం నాయకులు

వికారాబాద్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:
వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు వికారాబాద్ జిల్లాలో గురువారం పర్యటించారు. మంత్రి పర్యటనను తెలుసుకున్న ఉపాధిహామీ కాంట్రాక్ట్ ఉద్యోగులు అనంతగిరిలో మంత్రిని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఉపాధిహామీ కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం నాయకులు మాట్లాడుతూ, ఉపాధి హామీలో రాష్ట్ర వ్యాప్తంగా కాంట్రాక్ట్ పద్ధతిలో పని చేస్తున్న 3,874 మంది ఉద్యోగులకు పే స్కేల్ వర్తింప చేయాలని వినతిపత్రంలో కోరారు. 2002 మార్చి నెలలో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో, 2023 ఫిబ్రవరి నెలలో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో సీఎం కేసీఆర్ ఉపాధీహామీ కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామని, సెర్ప్ ఉద్యోగులకు సైతం పే స్కేల్ వర్తింప జేస్తామని హామీ ఇచ్చినట్లు వారు గుర్తు చేశారు. ఇప్పటికైన ఇచ్చిన హామీ నెరవేర్చాలని మంత్రికి ఇచ్చిన వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధిహామీ కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు నవీన్‌కుమార్, జిల్లా నాయకులు భీమయ్య, నర్సిములు, శ్రీనివాస్, సుధాకర్, రత్నం తదితరులు పాల్గొన్నారు.

నేడు కొత్తూర్‌లో అంబేద్కర్ విగ్రహావిష్కరణ

కొత్తూర్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త :
మహానీయుల సేవలను రేపటితరం గుర్తుంచుకునేందుకు ఎంతో కృషి చేస్తున్న కొత్తూర్ మండల ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి మరో ముందడుగు వేశారు. మహానీయుల ఆశయాలు సేవల స్ఫూర్తిని భావితరాలకు అందించడంలో భాగంగా ఇంతకుముందు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో సుమారు రూ.4లక్షల వ్యయంతో మహాత్ముని విగ్రహాన్ని ఏర్పాటు చేయించిన ఆయన ఇప్పుడు మరో రూ.4లక్షల వ్యయంతో అంబేద్కర్ విగ్రహా ఏర్పాటుతో ఆయన కొత్తూర్ మండలంపై చెరగని ముద్ర వేశారు. మండలంలో ఎక్కడ లేని విధంగా సుందరంగా భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని తయారు చేయించారు. ఈసందర్భంగా ఆయన ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.... అంబేద్కర్ జయంతి సందర్భంగా శుక్రవారం ఉదయం 11గంటలకు అంబేద్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ చేతుల మీదుగా అవిష్కరిస్తారని తెలిపారు. రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కుల వివక్ష, అంటరానితనం లాంటి అడ్డుగోడలను బద్దలు కొట్టిన మహానీయుడని, ఆయన స్ఫూర్తిని సజీవంగా నిలుపుతూ, ఆయన ఆశయాల సాధనకై కృషి చేస్తూ భావితరాలకు మార్గనిర్దేశం చేసేందుకై ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అత్యంత వైభవంగా నిర్వహించే ఈ విగ్రహావిష్కరణకు మండల పరిధిలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అంబేద్కర్ అభిమాన సంఘాల నాయకులు, యువత, ప్రజలు పెద్ద ఎత్తున్న పాల్గొనాలని కోరారు.

గౌడసంఘం భవన నిర్మాణం పూర్తి చేసేందుకు కృషి

-జిల్లా ఎంపిటిసిల సంఘం గౌరవ అధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి

కడ్తాల్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :
మండల కేంద్రంలో అసంపూర్తిగా ఉన్న గౌడసంఘం భవన నిర్మాణం పూర్తి చేసేందుకు కృషి చేస్తానని, జిల్లా ఎంపిటిసిల సంఘం గౌరవ అధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో గౌడ సంఘం సభ్యులతో ఆయన సమావేశమయ్యారు. గౌడ సంఘం భవన నిర్మాణం నిధులు లేక అసంపూర్తిగా ఉందని, భవన నిర్మాణం పూర్తి చేసేందుకు సహకరించాలని గౌడ సంఘం సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ,అసంపూర్తిగా ఉన్న గౌడ సంఘ భవన నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ మేరకు గౌడసంఘం భవన నిర్మాణ పనులకు, మండల పరిషత్ నిధుల నుండి రూ. 2 లక్షల ప్రొసీడింగ్‌ను గౌడ సంఘం నాయకులకు ఆయన అందజేశారు. అనంతరం గౌడసంఘం నాయకులు శ్రీనివాస్‌రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బిక్యా నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బిచ్యనాయక్, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు జహంగీర్‌బాబా, సింగిల్ విండో డైరెక్టర్ చేగూరి వెంకటేష్, సర్పంచ్ పాండునాయక్, గౌడ సంఘం నాయకులు యాదయ్యగౌడ్, మల్లేష్‌గౌడ్, సుధాకర్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్,రమేష్‌గౌడ్, వెంకటయ్యగౌడ్, శంకరయ్యగౌడ్, రాజేందర్,రాజు, శ్రీను, జంగయ్య, మల్లేష్‌గౌడ్, శ్రీకాంత్ ఉన్నారు.

గౌడ సంఘ నాయకులకు ప్రొసీడింగ్ కాపీ అందజేస్తున్న దృశ్యం